నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 24 ఏప్రిల్ 2024 12 పేజీలు


# జన "సంద్రం"లా కాషాయమయమైన కొండగట్టు

## - అంజన్నను దర్శించుకున్న భక్తులు

## - బందోబస్తును ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ సన్ ప్రీతిసింగ్

**సూర్య మల్యాల**

మల్యాల మండలం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి చిన్న హనుమాన్ జయంతి వేడుకలు సందర్భంగా మంగళవారం కావడంతో కొండగట్టులో భక్తులు స్వాముల రద్దీ పెరిగింది. ఆంజనేయస్వామి జయంతి పండుగను పురస్కరించుకొని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అంజన్నను దర్శించుకున్నారు. ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి మొక్కు లు చెల్లించుకున్నారు. అంజన్నకు ఇష్టమైన రోజు మంగళవారం కావడం ఇదే రోజు హనుమాన్ జయంతి కావడం మరో విశేషం.. మంగళవారం కావడంతో భక్తులు అంజన్న మాల ధారణ స్వాములు వివిధ జిల్లాలు రాష్ట్రాల నుండి నడకదారిలో (మిగతా 2లో)









### మొదటి దశ ఓటింగ్ తరువాత

# నరేంద్ర మోడీ వెన్నులో వణుకు పుడుతుంది

## - రాష్ట్ర బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

## - పార్టీ పెద్దల సూచన మేరకు వెలిచాల రాజేందర్ నామినేషన్ లో పాల్గొన్నాం

## - ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ చేస్తాం..




**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మొదటి దశ ఓటింగ్ తరువాత నరేంద్ర మోడీ వెన్నులో వణుకు పుడుతుందని రాష్ట్ర బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్ ఇందిరా భవన్ లో డిసిసి అధ్యక్షులు మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లడుతూ పార్టీ పెద్దల సూచన మేరకు ,పార్టీ నాయకత్వం ఏకగ్రీవంగా వెలిచాల రాజేందర్ నామినేషన్ లో పాల్గొన్నాం. ఈరోజు ,రేపో పార్టీ అభ్యర్థి అధికారిక ప్రకటన వస్తుందని అన్నారు. పది సంవత్సరాల బీజేపీ పాలనలో ఏం చేసిందో చెప్పుకునే పరిస్థితిలో లేరు..దేశంలో ఉన్న సంపద కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తె సంపద నేరుగా ముస్లింలకు పంచుతారని చెప్తున్నాడని అన్నారు.నిన్న కాంగ్రెస్ పార్టీ పాంచ్ న్యాయ్ లో దేశ వ్యాప్తంగా కుల గణన చేస్తామని చెప్పింది..కుల గణన జరిగితే ఎస్సి, ఎస్టీ ,బీసీ లకు

(మిగతా 2లో)

### పెండింగ్ ప్రాజెక్టుల అనుమతులు ఇచ్చాకనే

# ఇచ్చంపల్లి ముచ్చట మాట్లాడండి

## - కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

- నీటి వాటాలు తేల్చకుండా ప్రాజెక్టుల అనుసంధానం ఏంటి
- తెలంగాణ ప్రభుత్వం దీనిపై స్పందించాలి

2లో



# యువకుడి దారుణ హత్య



**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా మల్యాల మండలం రాజారాం గ్రామ శివారు ఎస్సారెస్పీ కెనాల్ గేట్ల వద్ద మంగళవారం ఉదయం అనుమానస్పద స్థితిలో యువకుని మృతదేహం లభ్యమైంది. అయితే మృతుడు జగిత్యాల పట్టణం కృష్ణా నగర్ కు చెందిన ముస్కు మహిపాల్ రెడ్డి (34) మృతదేహంగా గుర్తించిన పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలంలో రక్తపు మరకలు,మృతదేహాన్ని కాల్చిన ఆనవాళ్లను పరిశీలించిన పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. భార్య జమున ఇచ్చిన ఫిర్యాదు మేరకు మల్యాల పోలీసులు కేసి నమోదు చేసుకుని, మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి తరలించి విచారణ చేపట్టారు. ఇదిలా ఉండగా మహిపాల్ దినసరి కూలీగా చికెన్ సెంటర్లలో పనిచేస్తుండేవాడని కుటుంబ సభ్యుల ద్వారా తెలిసింది.



# మొదటి దశ ఓటింగ్ తరువాత నరేంద్ర మోడీ వెన్నులో వణుకు పుడుతుంది

**(మొదటి పేజి తరువాయి)**

న్యాయం జరుగుతుందని భావించింది .ప్రధాని మోడీ మీ ఇల్లు గుంజుకుంటారు.. మీ బంగారం, మీ సంపద గుంజుకుంటారని మాట్లాడుతు న్నారు. దేశ జనాభా కి న్యాయకత్వం వహించాల్సిన వ్యక్తి దేశ సార్వభౌమత్వానికి విఘాతం కలిగిస్తున్నారు..దీని మిద సుప్రీం కోర్టు సుమోటగా స్వీకరించాలి.. దీని మీద విచారించాలని కోరుతున్ననని అన్నారు. రాముడు అందరి వాడు.. హనుమాన్ జయంతి రోజు గుడికి పోయినము అని అన్నారు. గత 3 నెలలుగా నరేంద్ర మోడీ ఫోటోలు లేవు.. ఇంటింటికీ నరేంద్ర మోడీ ఫోటోలు చూపెట్టి ఓట్లు అడుగతలేరు.. ఇంటింటికీ రాముడి ఫోటోలు చూపెట్టి.. గోడలకి రాముడి పేర్లు రాసి ,అక్షింతలు పంచుతూ రాసి ఓట్లు అడుగుతున్నారు. తెలంగాణ ప్రజలు చైతన్యవం తులు.. కచ్చితంగా ఆలోచన చేస్తారని అన్నారు.ఎంపి బండి సంజయ్ గురించి మాట్లాడుతూ 1200 కోట్ల లెక్క చెప్పుడు కాదు..ప్రత్యేకంగా ఏం చేశావు .ఈ నియోజకవర్గం కోసం తిరుపతి వెళ్ళడానికి వేసిన రైలు రెండు రోజులకు ఒకసారి తెస్తే..దానిని రోజూ నడిచేలా ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. పాస్ పోర్ట్ ఆఫీస్ ,మోడల్ స్కూల్స్, కేంద్రీయ విద్యాలయాల తెచ్చాం.. విద్యాలయాలు తెచ్చాం మాత శిశు హాస్పిటల్ తెచ్చాం..ఈ నియోజక వర్గానికి ప్రత్యేకించి నువ్వు ఏం చేశావో చెప్పు .మాతృత్వం ,తల్లి బిడ్డల గురించి మాట్లాడిన మూరు?డు. .తల్లి బిడ్డల జన్మ ,నర్స్ చెప్పే వరకు తెలియదన్న మూరు?డు మనకు అవసరమా ..? అని అన్నారు. కరీంనగర్ , సిరిసిల్ల డిసిసి అధ్యక్షులు షెడ్యూలు వేసుకొని ప్రతి మండలాలకు సమావేశాలు ఏర్పాటు చేస్తాం..

కరీంనగర్ సీటు గెలవబోతున్నం..

ఈ రెండు పార్టీల నేతలను ప్రజలు తిరస్కరించారని అన్నారు.ఆరోగ్య శ్రీ 10 లక్షలు ,మహిళలకు ఉచిత బస్సు,500 కి గ్యాస్ ,200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం ..నియోజకవర్గానికి 3500 ఇళ్లు ఇస్తాం..ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ చేస్తాం..వచ్చే వర్షాకాలపు పంటకి 500 బోనస్ ఇస్తున్నాం. .వీటన్నిటినీ ప్రజల్లోకి తీసుకెళ్తామ.బీజేపీ , బిఆర్ఎస్ లలో ఉన్న ప్రజాస్వామ్య వాదులు కాంగ్రెస్ కి మద్దతు ఇవ్వండని అన్నారు.నాకు ఎవరితో విబేధాలు లేవని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు వెలిచాల రాజేందర్ రావు, మాజీ శాసనసభ్యులు కోడూరు సత్యనారాయణగౌడ్ ,ఆరేపల్లి మోహన్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ,కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, వైద్యుల అంజన్ కుమార్, ఏం డి తాజ్ కర్రసత్య ప్రసన్న రెడ్డి, పడాల రాహుల్ ,పులి ఆంజనేయులు గౌడ్ ,మునిగంటి అనిల్, కొరివి అరుణ్ కుమార్ తదితరులతో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెండింగ్ ప్రాజెక్టుల అనుమతులు ఇచ్చాకనే...ఇచ్చంపల్లి ముచ్చట మాట్లాడండి

**- కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్**

**- నీటి వాటాలు తేల్చకుండా ప్రాజెక్టుల అనుసంధానం ఏంటి - తెలంగాణ ప్రభుత్వం దీనిపై స్పందించాలి**

**06 సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బీజేపీ కేంద్ర ప్రభుత్వం నదుల అనుసంధానం పేరుతో కొత్త నాటకానికి తెరలేపిందని. ..తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న సమ్మక్క బ్యారేజ్, అదనపు టీఎంసీ, సీతారామ ప్రాజెక్టు, వార్ధా బ్యారేజ్ లకు అనుమతులు ఇచ్చాకనే. .ఇచ్చంపల్లి ముచ్చట మాట్లాడాలని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గోదావరి..కృష్ణ రెండు నదులు నిరంతరం ప్రవహిస్తాయి నదుల అనుసంధానం ద్వారా పూర్వపు కరీంనగర్, వరం గల్ జిల్లాల్లో మళ్లీ నీటి గోస తప్పదని పేర్కొన్నారు.తెలంగాణ ప్రాంతానికి గోదావరి నది ఒక కల్పతరువని .. కేంద్రం ఎంఓయూ రాష్ట్ర ప్రభుత్వాలకు పంపడం ఎంటన్నారు. గోదావరిలో తెలంగాణ వాటా తేల్చాలి... కోటి ఎకరాలకు సాగు సాగునీళ్లు, త్రాగునీళ్లు ఇక్కడి నుంచే పోతాయని...గోదావరి నది ప్రజలకు ఆధారమని అన్నారు.ఇచ్చంపల్లి దగ్గర పెద్ద డ్యాం కట్టి నీళ్లను ఇతర రాష్ట్రాలకు తరలిస్తే ఇక్కడ చూస్తూ ఊరుకునేది లేదన్నారు.ఈ నదుల అనుసంధానం ద్వారా పెద్ద అడవి ప్రాంతం కనుమరుగు కావడంతో పాటు, వ్యవసాయ భూములను కోల్పోవడం జరుగుతుందన్నారు.కేంద్ర ప్రభుత్వం ఎంఓయూ పత్రాలపై సంతకాలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి లేఖలు రాస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏం అడుగుతుందని ప్రశ్నించారు. తెలంగాణ లో నలుగురు బీజేపీ ఎంపీలు గెలిచి దీనిపై ఏం స్పందించడం లేదన్నారు.ఇచ్చంపల్లి ప్రాజెక్టు సర్వే 1985లో అప్పటి సీఎం ఎన్టీ రామారావు హయాంలో చేశారని పేర్కొన్నారు. ఇచ్చంపల్లి ప్రాజెక్టు కార్యాలయం వరంగల్ లో ఉండేదని, అప్పుడు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు వ్యతిరేకించాయన్నారు.గంగా నది నుంచి మహానదికి ఇంత వరకు సర్వే లేదని, గోదావరి నుంచి కృష్ణ..కావేరి నదులకు అక్కడి నుంచి తమిళనాడుకు ఎలా తరలిస్తారని దుయ్యబట్టారు. నీటి పంపకాల విషయం తేల్చకుండా ఎలా అనుసంధానం చేస్తారని, గోదావరి బేసిన్ లో తెలంగాణ వాటా 968 టీఎంసీలు రావాల్సి ఉంటుందన్నారు. తెలంగాణ రైతాంగం ఏళ్ళ కాలంగా సాగునీళ్ల కోసం అనేక ఇబ్బందులు పడ్డారని, కాళేశ్వరం ప్రాజెక్టు కట్టాకనే రైతుల బాధలు తొలిగిపోయాయని పేర్కొన్నారు. ఈ నీళ్లు వస్తేనే రైతులకు సాగునీళ్లు వస్తాయని, కరీంనగర్,, వరంగల్ జిల్లాల రైతులకు గోదావరి నీళ్లు మాత్రమే దిక్కన్నారు.నదుల అనుసం ధానంపై బండి సంజయ్ సమాధానం చెప్పాలని, కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వమంటే ఇవ్వలేదన్నారు గోదావరి జలాలను తరలిస్తే బ్రతుకులు ఏమవుతాయని, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టితో కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టు లు కట్టారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ నదుల అనుసంధానం నిలిపివేయాలని, గోదావరి నదిలో నీటి వాటాలు తేల్చాలన్నారు. రాష్ట్రాలకు బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఈ లేఖలు రాసి ఆగం చేస్తోందని 8-04-2024న కేంద్రం ఇతర రాష్ట్రాలకు లేఖలు రాసిందన్నారు.47 టీఎంసీలతో సమ్మక్క బ్యారేజ్ కి క్లియరెన్స్ , సీతారామ ప్రాజెక్టు, వార్ధా ప్రాజెక్టు ల అనుమతులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు.కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ నోటికి ఏదీ వస్తే అది అర్థరహితంగా మాట్లాడుతన్నారు.కాంగ్రెస్ ప్రభు త్వం మేడిగడ్డ వద్ద కాఫర్ డ్యాం కట్టక పోవడంతో 50 టీఎంసీల నీళ్లు వృధాగా పోయాయి.మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు కుంగిన అంశంపై కేంద్ర ప్రభుత్వం అధికారులు చూసి వెళ్లి ఐదు నెలలు అయినా ఇప్పటి వరకు నివేదిక ఇవ్వలేదురాష్ట్ర నీటిపారుదల శాఖామంత్రి మేడిగడ్డ వద్ద కాఫర్ డ్యాం కోసం టెండర్లు పిలుస్తున్నాం అన్నారు.. .ఇన్ని రోజులు ఏమైందన్నారు. ఎంపీ బండి సంజయ్ స్పందించాలి...నదుల అనుసంధానం చేయడం కాదు. దేవుళ్ళ పేరు మీద బ్యారేజీలు, ప్రాజెక్టు లు కట్టినోల్లం మాకు చెప్పుతారా దేవుడి గురించి... ఎంపీ బండి సంజయి... ధర్మం ఆని చెప్పడం ఏంటి...ధర్మం అంటే తన పని తాను చేయాలి... తెలంగాణ లోని పెండింగ్ ప్రాజెక్టుల అనుమతుల కోసెం ప్రాజెక్టు ల అనుమతుల కోసం ప్రభుత్వం తో కలిసి పని చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ భానుప్రసాద్ రావు, నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవిందర్ రావు,మేయర్ సునీల్ రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణ రావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ గ్రంథాలయ అధ్యక్షుడు పొన్నం అనీల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# జన"సంద్రం"లా కాషాయమైన "కొండగట్టు"

**(మొదటి పేజి తరువాయి)**

కొంతమంది వాహనాల ద్వారా మరికొంతమంది భక్తులు అంజన్న మాల ధరించిన స్వాములు సుమారు 50 వేల నుండి 70 వేల వరకు వచ్చినట్లు అధికారులు అంచనా వేశారు.. జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ సన్ ప్రీతిసింగ్భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కొండగట్టుకు ఇరువైపులా జేఎన్టీ సమీపంలో ఒకవైపు పార్కింగ్ మరోవైపు గుట్ట కింద పోలీసులు చెక్ పోస్టులు ఏర్పాటు చేసిపంపిస్తున్నారు.మంగళవారం రోజుజిల్లా ఎస్పీ సన్ ప్రీతిసింగ్ కొండగట్టుకు వచ్చి బందోబస్తు ఏర్పాట్లనుపర్యవేక్షించారు.. అనంతరం ఎస్పీ అంజన్న ఆలయంలో పూజలు అందుకున్నారు.. సోమవారం నుండి జయంతి ఉత్సవాలు ప్రారంభమైనప్పటికీ రెండో రోజు మంగళవారం భక్తులు స్వాముల తాకిడి ఎక్కువైంది. కోనేరులో స్వాములు స్నానాలు చేసి అనంతరం అంజన్న ను దర్శించుకునేందుకు క్యూలైన్లో భారీ ఎత్తున భక్తులు స్వాములు అంజన్న దర్శనం కోసం గంటలకొద్దీవేచి ఉన్నారు. దర్శనం అనంతరం ప్రత్యేక గదులలో అంజన్న స్వాములు మాల విరమణ చేసుకుంటున్నారు.. దర్శనం కోసం వచ్చే భక్తుల కోసం లడ్డు ప్రసాదాల కోసం ప్రత్యేకంగా కౌంటర్లను ఏర్పాటు చేశారు.. భక్తులకు మంచినీటి వసతిని కూడా ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు. జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ అంటూ కొండగట్టులో నామస్మరణతో గత రెండు రోజుల నుండి మార్మోగుతుంది.. అంజన్న స్వాములతో ప్రస్తుతం కొండగట్టు కాషాయ మయంగా మారింది...

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఏసిపి శ్రీనివాస్ జీ

**సూర్య, వీణవంక**



రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని వీణవంక మండలంలో సమస్యాత్మక గ్రామాలైన వల్భాపూర్, వీణవంక, ఘన్ముకుల, ఎలబాక, చల్లూరు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను మంగళవారం హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ, జమ్మికుంట రూరల్ సీఐ కిషోర్, ఎస్ఐ తోట తిరుపతి లతో కలిసి సందర్శించారు. ఆయా గ్రామాల్లోని పంచాయితీ కార్యదర్శులు, బూత్ స్థాయి అధికారులతో ఏసిపి మాట్లాడి అక్కడి పరిస్థితులను తెలుసుకొని ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, సిఐఎస్ఎఫ్ బలగాలు తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ లో హనుమాన్ భక్తుల బైక్ ర్యాలీ

**సూర్య, హుజురాబాద్**



హనుమాన్ జయంతి సందర్భంగా హుజురాబాద్ పట్టణంలో మంగళ వారం హుజురాబాద్ హనుమాన్ భక్తులు బైక్ ర్యాలీ నిర్వహించారు. భక్తులంతా దేవాలయం నుండి పట్టణంలోని పురవిధుల గుండా మాల దారులు, బిజెపి నాయకులు, భజన మండలి సభ్యులు, భక్తులు జై శ్రీరామ్.... నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామాంజనేయ భజన మండలి సభ్యులు, బిజెపి పట్టణ అద్యక్షులు గంగిశెట్టి రాజు, భక్తులు, మాలధారలు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలి

**- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**సూర్య, జమ్మికుంట**



చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు మంగళవారం జమ్మికుంటలోని చేనేత సొసైటీ లో ఆయన మాట్లాడుతూ. జమ్మికుంట చేనేత సొసైటీ పర్యవేక్షణకు వస్తే సుమారు 80 లక్షల స్టాక్ మిగిలి ఉందని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 15 కోట్ల వరకు స్టాక్ ఉందని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి చేనేతల వస్త్రాలు మొత్తం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేనేత కార్మికులకు అండగా ఉండి వారి ఉత్పత్తి చేసిన మొత్తం కొనుగోలు చేసి జీవితాల్లో వెలుగు నింపారని అన్నారు. చేనేత కార్మికులకు దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగి మరణిస్తే వారి కుటుంబానికి ఐదు లక్షల బీమా కూడా కేసీఆర్ పాలనలో ఇచ్చారని, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో చేనేత కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు చేనేత కార్మికులను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గు ఉందా అని ప్రశ్నించారు. చేనేత కు సంబంధించిన మంత్రికి కూడా కనీస వారి బాధల పట్ల అవగాహన లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. రాజకీయాలను పక్కనపెట్టి వారికి ప్రభుత్వం అండగా నిలవాలని అన్నారు. చేనేతలను ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్ పార్టీకి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో చేనేతలంతా కర్రు కాల్చి వాతపెట్టాలని అన్నారు. కరీంనగర్వ్యాప్తంగా చేనేత కార్మికులు తయారు చేసిన వస్త్రాలు కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేయాలని లేనియెడల తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయనహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావుతోపాటు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు పాల్గొన్నారు

## చిరుతల రామాయణానికి ముదిరాజుల ఆర్థిక చేయూత

**సూర్య, జూలపల్లి**



వడ్కాపూర్ గ్రామంలో చిరుతల రామాయణం కళా బృందం ఆధ్వర్యంలో నిర్వహించబోతున్న చిరుతల రామాయణ ప్రదర్శన కార్యక్రమ నిర్వహణ కోసం కళాబృందం సభ్యులకు ముదిరాజుల కుల సంఘం తరపున రూ.10116 అందించారు. ప్రాచీన కళ లను భావితరాలకు అందించడం అభినందనీయమని కుల సంఘం అధ్యక్షులు కనకట్ల స్వామి,ఉపాధ్యక్షులు జెట్టి సతీష్,కోశాధికారి తీగల రమేష్,సంఘం డైరెక్టర్ జెట్టి వెంకటేశం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు చిక్కుడు స్వామి,ఆకుల కుమార్, కనుకరెడ్డి సంపత్,గుమ్మడి స్వామి,సత్తయ్య. కనకట్ల లచ్చయ్య,కనకట్ల కనకయ్య, కుమ్మరి కొమురయ్య,కనకట్ల శంకరయ్య,మోహన్,అంజయ్య. రాజయ్య, ఆకుల లక్ష్మణ్,రంజిత్,గీకురు వెంకటేశం, మల్లేశం,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ చేసింది శూన్యం

# 12 వేల కోట్ల తో అభివృద్ధి పనులు చేసిన బండి సంజయ్ ని గెలిపించాలి

**- బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి**

**సూర్య, చొప్పదండి**

డిసెంబర్ కల్లా రైతుకు రెండు లక్షల రుణ మాఫీ వడ్లకు 500 బొనస్ , ఎకరాకు 15 వెలు రైతు భరోసా ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చాక మొండి చెయ్యి చూపి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి రైతుల ఓట్లు అడిగే హక్కు లేదని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు.బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి అధ్యక్షతన గంగాధర మండల కేంద్రంలో జరిగిన కరీంనగర్ పార్లమెంటు రైతు సమ్మేళనం లో ఆయన మాట్లాడుతూ బండి సంజయ్ తెచ్చిన అభివృద్ధి నిధులను తాను తెచ్చానని వినోద్ రావు



చెప్పుకోవడం హాస్యాస్పదమని అన్నారు. తెరాస నాయకులు కరీంనగర్ లో భూ కబ్జాలకు పాల్పడ్డ రౌడీ షీటర్లని ధరణి పేరుతో రైతులనుంచి గుంజీన లంచాలు వాపస్ ఇచ్చి ప్రచారానికి రావాలని డిమాండ్ చేశారు.తాలు తరుగు పేరుతో రైతుల కల్లాల వద్ద దోచుకున్న బందిపోటు దొంగలకు వినోద్ రావు, కేటిఆర్ కేసీఆర్ నాయకులని ఆయన విమర్శించారు. మోడీ చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ బండి సంజయ్ కుమార్ కు మూడు లక్షల మెజారిటీ తో గెలిపించేలా బీజేపీ కిసాన్ మోర్చా శ్రేణులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి మూగ జయశ్రీ, బీజేపీ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, నాయకులు పెరుక శ్రవణ్, అన్నాడి రాజిరెడ్డి, కృష్ణస్వామి, కోడిపల్లి గోపాల్ రెడ్డి, సత్తు తిరుమల రెడ్డి, కరివేద మహిపాల్ రెడ్డి, మోతే గంగారెడ్డి, చింతపల్లి మోహన్ రావు వైద రామానుజం తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ రైతుకు పడితపల్లి మల్లేశంకు సన్మానం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



గంగాధర మండలం మల్లాపూర్ కి చెందిన ఆదర్శ రైతు అవార్డు గ్రహీత పడితపల్లి మల్లేశంను బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి సన్మానించి అభినందించారు.సాటి రైతులకు సాగు మెలుకువలు నేర్పించాలని రసాయన రహిత వ్యవసాయం విస్తృత పరచాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన మల్లేశంకు డయాలసిస్ సందర్భంగా వారి యొక్క కుటుంబం గడపలేని పరిస్థితి వలన వారి కుటుంబానికి రైస్ బ్యాగు కిరాణం సామాను, మరొక నిరుపేదకుటుంబానికి రైస్ బాగ్ కిరాణం సామాను, అలాగే కూలి పని చేసుకునే గుడిసె ప్రాంతాల్లో నివసించే వారికి పేద మహిళలకు చీరల పంపిణీ చేశారు .పిల్లలకు టవల్స్ పంపిణి అన్న ప్రసాదము సుమారు 200 మందికి చేయడం జరిగింది. ఈ ప్రోగ్రాంకు సరిత శ్రీనివాస్ సహకరించారు .ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్ ,సాజిద్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## కాట్నపెల్లిలో వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండలంలోని కాట్నపెల్లి గ్రామంలో శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఎంతో వైభవంగా జరిగాయి. ఉదయం నుండే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా పురోహితులు స్వామి వారి కళ్యాణం, పల్లకి సేవ, ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం స్వామి తీర్థ, ప్రసాదాలను భక్తుల కు అందచేశారు. బ్రహ్మోస్తవలలో భాగంగా రథోత్స వం నిర్వహిం చారు. కాగా రాథోత్సవం పురస్కరించుకొని కాట్నపల్లి రెడ్డి యూత్ వింగ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన భక్తులకు రెడ్డి యూత్ వింగ్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## విద్యార్థులకు ప్రగతి పత్రాల పంపిణీ

**సూర్య, చొప్పదండి**



మండలంలోని రెవెల్లె పాఠశాల విద్యా ర్థులకు ప్రోగ్రెస్ కార్డులు పంపిణీ చేశారు. ఏప్రిల్ 23 పాఠశాల విద్యా సంవత్సరంలో చివరి పనిదినం కావడ ంతో పాఠశాల హెచ్ఎం సిరిపురం ఆనందం విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డ్స్ అందించారు. అనంతరం పేరెంట్ టీచర్స్ మీటింగ్ ఏర్పాటుచేసి విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రులకు వివరిం చారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్ మాట్లాడుతూ ఎండల కారణంగా విద్యార్థులు ఆరు బయట ఉదయం సాయంత్రం మాత్రమే ఆడుకో వాలని, చెరువులు కుంటలకు ఈతకు పెద్దల పర్యవేక్షణలో మాత్రమే వెళ్లాలని సూచించారు.తరచుగా నీళ్లను త్రాగాలని, ఇంట్లో వీలైనన్ని కథల పుస్తకాలు చదువుకోవాలని,ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ వర్క్స్ నేర్చుకోవాలని,క్యారం, చెస్ వంటి ఇండోర్ గేమ్స్ ఆడుకోవాలని విద్యార్థులకు సూచించారు.

## రిటైర్డ్ ఉద్యోగులకు కంటి పరీక్షలు



**సూర్య, హుజురాబాద్**

తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని పెన్షనర్స్ భవన్ లో రిటైర్డ్ ఉద్యోగులకు హైదరాబాద్ కు చెందిన మెడి విజన్ ఆసుపత్రి వైద్యులతో కంటి పరీక్షలు నిర్వహించారు. గత నెల 17న సుమారు 100 మందికి మెడి విజన్ ఆసుపత్రి పరీక్షలు నిర్వహించగా కంటి పరీక్షల కోసం ఎంపిక చేసిన వారికి మంగళవారం తిరిగి వైద్య పరీక్షలు నిర్వహించారు. వారితో పాటు మరో 30 మందికి పరీక్షలు నిర్వహించారు. రిటైర్డ్ ఉద్యోగులను నేత్ర శస్త్ర చికిత్సల కోసం హైదరాబాద్ మెడి విజన్ ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో నేత్ర వైద్యులు డిపి సింగ్, ఆర్గనైజేషన్ షేక్ ఖలీల్, టెక్నిషన్ చేకూరి బాలాజి, తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి విష్ణుదాస్ గోపాల్ రావు, కోశాధికారి కోయల్ కార్ బాలాజి, ప్రచార కార్యదర్శి గంజి జయ వర్ధన్, గాజుల చారుదత్తు, పదిరే గణపతిరెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి మౌటం రవిందర్, కాసార్ల శ్రీహరి, మౌటం రవీందర్, జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మన్నెంపల్లి ఎంపీపీస్ పాఠశాల లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సమావేశం

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెం పల్లి గ్రామం లో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మంగళవారం రోజున పాఠశాలలో సమావేశం నిర్వహించడం జరిగిం ది. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదుగాలని పేర్కొన్నారు.సమావేశం అనం తరం విద్యార్థుల కు ప్రోగ్రెస్ కార్డులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లొ పంచాయతీ కార్యదర్శి డి శ్రీనివాస్, ప్రధాన ఉపద్యులు పార్థసారథి, అమ్మ ఆదర్శ పాఠశాల చేర్మెన్ కందుకూరి జ్యోతి మనఊరు మనబడి కమిటీ సభ్యులు రావుల శ్రీనివాస్, ఉపద్యులు మహిపాల్ రెడ్డి,విద్యార్థులు , విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు

## కాలువ కబ్జాపై అధికారుల విచారణ

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణ శివారులోని మోడల్ చెరువు నుండి గుండ్ల చెరువుకు వెళ్లే కాలువ కబ్జాకు గురైందని పలువురు అధికారు లకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో మంగళవారం అధికారులు విచారణ జరిపారు. నీటిపారుదల శాఖ ఏఈ రవిచందర్, ఆర్ఐ శేఖర్, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి అశ్విని గాంధీ లు ఫిర్యాదుదారు కొలిపాక సమ్మయ్య సమక్షంలో కబ్జాకు గురైన ప్రాంతానికి వెళ్లి ప్రత్యక్షంగా పరిశీలన జరిపారు. మోడల్ చెరువు నుండి గుండ్ల చెరువుకు వెళ్లే కాలువలు కొంత మేరకు ఆక్రమణకు గురైనట్లు ప్రాథమికంగా అధికారులు అంచనాకు వచ్చారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ ఏఈ రవిచం దర్ మాట్లాడుతూ కాలువ కొంతమేర ఆక్రమణకు గురైనట్టు కనిపిస్తుందని, పూర్తిగా ఎంత మేరకు కబ్జాకు గురైన విషయం రెండు రోజుల తర్వాత సర్వే నిర్వహించి హద్దులు వేయిస్తామని ఆయన అన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా బైక్ ర్యాలీ

**సూర్య, వీణవంక**



హనుమాన్ జయంతి సందర్భంగా మండలంలోని మామిడాలపల్లి గ్రామం లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం నుండి వీణవంక లోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు హనుమాన్ మాల దారులు, హిందూ బంధువులు అందరూ కలసి బైక్ ర్యాలీ నిర్వహించారు. హిందువులందరూ ఐక్యత తో కలిసి ఉండాలని, రాబోయే రోజుల్లో హిందూ ఐక్యతే ముఖ్యమని భావించి ప్రతి ఒక్క హిందువు ఆలోచించాలని పలువురు వక్తలు కోరారు. ఈ కార్యక్రమంలో గోవింద మాల దారులు రఘు, నర్సింహా రాజు, ఆదిరెడ్డి, సంపత్ రావు, నరేశ్, మల్లారెడ్డి, సదానందం, గణపతి, శ్రీనివాస్, గోవింద రెడ్డి, సురేందర్ రెడ్డి, సమ్మయ్య, రవీందర్, గోపీ, అజయ్, నవీన్, శంకర్, సంతోష్, శ్రీనివాస్, రాకేష్, వంశీ, శివ, సదానందం, వెంకటేశ్, రామ్ లక్ష్మణ్, వీరస్వామి, ఎల్లయ్య గౌడ్, నాని, శ్రీనివాస్, వివిధ గ్రామాల హిందూ బంధువులు పాల్గొన్నారు.

## వచ్చునూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు ని పరామర్శించిన ఎమ్మెల్యే

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం వచ్చునూర్ గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉప్పులేటి సతీష్ తండ్రి ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని మంగళవారం మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనా రాయణ పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, బ్లాక్ అధ్యక్షులు గౌడ్, జిల్లా కార్యదర్శి మామిడి అనిల్, sc విభాగం అధ్యక్షులు రెడ్డిగాని రాజు, మండల ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి రాజు,నాయకులు హాసన్ గారు, బండిపల్లి బాలయ్య, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ బూత్ లను సందర్శించిన ఏసిపి

**సూర్య, ఇల్లందకుంట**



హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి.గారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి , జమ్మికుంట రూరల్ ఇన్స్పెక్టర్ కిషోర్ , ఇల్లందకుంట ఎస్సై రాజ్ కుమార్ లు మంగళవారం మండలంలోని సమస్యాత్మక పోలింగ్ బూత్ లు అయిన మల్యాల, సిరిసేడు , ఇల్లందకుంట గ్రామాలను, సిరిసేడు చెక్ పోస్ట్ ను సందర్శించి తగిన సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అశ్వవాహన సేవ లో రాములోరు

**సూర్య, ఇల్లందకుంట**

అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లంద కుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం సీతా సమేత రాముల వారిని మేళ తాళాలు, భాజా భజంత్రీలు, మంగళ వాయిద్యాలు, పండితుల వేద మంత్రోత్స వాల మధ్య అశ్వవాహన సేవ ను నిర్వహించారు ఈ సందర్భంగా స్వామి వారిని ప్రధాన మందిరం చుట్టూ ఊరేగించారు. ఈ మహత్తర సన్నివేశంలో పాల్గొనడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అశ్వవాహనంపై సీతా సమేత శ్రీరామచంద్రమూర్తిని చూసిన భక్తులు సంతో షాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కందుల సుధాకర్, ఆలయ అర్చకులు రామాచార్యులు, వంశీధరాచార్యులు, నవీన్ శర్మ, జూనియర్ అసిస్టెంట్లు, భక్తులు పాల్గొన్నారు.




## గమనిక

క్లాసీఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## CHANGE OF NAME

I, Mirza Rafiulla Baig S/o Mirza Vazeer Baig, R/o. H.No.7-3-79, Kashmeergadda, Karimnagar here by announce and changed my daughter's name Zubeda Maheen, has been chan ged to as ZUBEDA RAFI, D/o. Mirza Rafiulla Baig, now she will be known as Zubeda Rafi for all further purpose.




సేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

జగిత్యాల

బుధవారం 24 ఏప్రిల్ 2024




# బిజెపి గెలుపే మాదిగల గెలుపు

**- మాదిగలంతా బండి సంజయ్ కే ఓటు వేయాలి**

**సూర్య కొడిమ్యాల**

సూర్య జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రం లోని బిజెపి కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ బిజెపి నాయకులు కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత లోక్ సభ ఎన్నికల్లో మాదిగలకు ఒక్క స్థానం కూడా కేటాయించని కాంగ్రెస్ పార్టీకి మాదిగల ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. ఆత్మగౌరవం ఉన్న ఏ మాదిగ బిడ్డ కాంగ్రెస్ కు ఓటు వేయొద్దని అన్నారు. పది ఏళ్లు రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్ అన్ని రంగాల్లో మాదిగలను ఘోరంగా అణచివేసే ప్రయత్నం చేశాడని అన్నారు. పదేళ్లు మంత్రివర్గంలో మాదిగలకు అవకాశం ఇవ్వని కేసీఆర్ ను నమ్మి మాదిగలు ఎవరు బిఆర్ఎస్ కు ఓటు వేయొద్దని అన్నారు. మాదిగల చిరకాల ఆకాంక్ష అయిన ఎస్సీ



వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే బాధ్యతను తీసుకున్న నరేంద్ర మోడీకి అండగా నిలబడాల్సిన బాధ్యత మాదిగ ప్రజల మీద ఉన్నదని అన్నారు. బిజెపి ప్రస్తుత లోక్ సభ ఎన్నికల్లో మాదిగలకు రెండు స్థానాలు కేటాయించి అలాగే ఉప ఎన్నిక జరుగుతున్న కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గ టికెట్ కూడా మాదిగలకు కేటాయించి వంద శాతం ప్రాతినిధ్యం కల్పించిందన్నారు. ఎస్సీ వర్గకరణతోపాటు జనాభాకు తగినట్టుగా సీట్లు ఇచ్చి మాదిగలను గౌరవించిన బిజెపికే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు కరీంనగర్ లోక్ సభ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బండి సంజయ్ ని కులమతాలకు రాజకీయాలకతీతంగా పెద్ద ఎత్తున ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యంయస్పి,జగిత్యాల జిల్లా అధ్యక్షులు దూమల గంగారాం, ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ, బిజెపి మండల అధ్యక్షులు రేకులపల్లి రవీందర్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీను(జగన్), సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఎనుగందుల భిక్షపతి, యంయస్పి జిల్లా అధికార ప్రతినిధి బెజ్జాకి సతీష్,జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్, బిజెపి మండల మహిళ అధ్యక్షురాలు అంకం పద్మ, బిజెపి నాయకులు ఏలేటి నరసింహారెడ్డి, సింగిరెడ్డి తిరుపతి రెడ్డి ,నాంపల్లి రాజేశం,మచ్చ రాజు,అంకం మహేం దర్, బొక్కెన అరుణ్ కుమార్, తాండ్రలా బాబు, దళిత మోర్చ మండల అధ్యక్షులు అక్కెనపల్లి నరేష్,తదితరులు పాల్గొన్నారు

## హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి

**సూర్య ధర్మపురి:**



హనుమాన్ జయంతి ఉత్సవా లను పురస్కరించు కొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం మండలం లోని హనుమాన్ దేవాలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మపురి పట్టణంలోని స్థానిక హనుమాన్ విగ్రహం వద్ద, గంగపుత్ర సంఘం వద్ద గల హనుమాన్ దేవాలయలను మంగళవారం ఆయన దర్శించుకున్నారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్ర మంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్, ఆశెట్టి శ్రీనివాస్, వొజ్జల లక్ష్మణ్, నాయకులు, కార్యకర్తలు, భక్తులు, పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**సూర్య ధర్మపురి**





జగిత్యాల జిల్లా ధర్మపురి మండలంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు మండల కేంద్రం లోని హనుమాన్ వాడలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయములో మహేంద్ర (మేదరి) సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు చిలివేరి రాజయ్య, ప్రధాన కార్యదర్శి మామిడిపెల్లి గోపాల్ ల పర్యవేక్షణలో జరిగిన హనుమాన్ జయంతి వేడుకలలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండే అర్చకులు స్వామివారికి హారతి, అర్చన, అభిషేకం తదితర పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం దాతల సహాయంతో దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదానంలో మహేంద్ర సంఘ సభ్యులు, శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వచ్చిన వివిధ ప్రాంతాల ఆంజనేయ స్వామి భక్తులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి 4 రోజుల జైలు శిక్ష

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణంలోని హనుమాన్ వాడకు చెందిన కొంద్ర కళ్యాణ్ (30) మద్యం సేవించి అజాగ్రత్తగా వాహనం నడపడం ట్రాఫిక్ ఎస్.ఐ రామచంద్రం కేసు నమోదుచేసి సంబంధిత కోర్టు లో హాజరుపరచగా న్యాయమూర్తి మంగళవారం నాలుగు రోజుల జైలు శిక్ష విధించడం జరిగింది. ఇలా మద్యం సేవించి అజాగ్రత్తగా వాహనాలు నడపటం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు మీ అజాగ్రత్త చర్య వలన మీరే కాకుండా అవతలివారి ప్రాణాలు పోవటానికి కూడా భాద్యులు అవుతున్నారు కావున మద్యం సేవించి వాహనాలు నడపకండి ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఎస్ఐ సూచించారు.

## రాఘవపట్నంలో ఘనంగా హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలు

**సూర్య గొల్లపల్లి**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో మంగళవారం ఘనంగా హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలు జరిగాయి. గుండు హనుమాన్ ఆలయంలో అంగరంగ వైభవంగా వేద పండితుల మంత్రోత్సరణల మధ్య జైశ్రీరామ్-జై హనుమాన్, జైశ్రీరామ్-జై హనుమాన్ అనే నినాదాలతో గుండు ఆంజనేయ ఆలయంలో దీక్షపరులు భక్తుల కరతాల ధ్వనులతో మార్మోగింది. హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా గుండు ఆంజనేయస్వామి ఆలయ కమిటీ చైర్మన్ సింగిరెడ్డి మోహన్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల జిల్లా లోని అనేక గ్రామాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారన్నారు. చిన్న జయంతి ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. వివిధ గ్రామాల నుండి భక్తులు ఆలయానికి రావడానికి ఇబ్బంది పడకుండా మాజీ సర్పంచ్ కాసార పరవిందు గౌడ్ ఆటోలను ప్రొవైడ్ చేయడం జరిగిందన్నారు. ఈ ఉత్సవ కార్యక్రమంలో వేద పండితులు రంగయ్య పంతులు, ఆంజనేయ పంతులు, పండితులు విష్ణుమాచార్యుల శిష్యులు, ధిక్షపరులు, ఆలయకమిటి సభ్యులు, వివిధ గ్రామాల భక్తులు, పాల్గొన్నారు.

## విజ్ డమ్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే

**సూర్య కొడిమ్యాల**




జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని విజ్ డమ్ విద్యా భారతి విద్యా సంస్థలలో గ్రాడ్యుయేషన్ డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ప్రీ ప్రైమరీ విద్యార్థిని విద్యార్థులకు పై తరగతికి వెళ్లడానికి గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులు వివిధ సాంస్కృతిక నృత్యాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సమజాసేవ చేసే స్థాయికి ఎదగాలి

**- ట్రస్మా జిల్లా అధ్యక్షులు శ్రీధర్ రావు**

**సూర్య జగిత్యాల**



విద్యార్థులు భవిష్యత్తులో సమాజానికి సేవచేసి స్థాయికి ఎదిగి తల్లితండ్రులు, గురువులకు పేరు తీసుకురావాలని ట్రస్మా జగిత్యాల జిల్లా అధ్యక్షులు సూర్య గ్లోబల్ స్కూల్ కరస్పాండెంట్ బోయిని పెల్లి శ్రీధర్ రావు అన్నారు. జిల్లా కేంద్రంలో సూర్య గ్లోబల్ స్కూల్లో మంగళవారం "సూర్య షైనింగ్ మూమెంట్స్2024" (కల్చరల్ మీట్) నిర్వహించిన కార్యక్రమం ఆద్యంతం విద్యార్థుల కేరింతలతో అట్టహాసంగా జరిగింది. కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరస్పాండెంట్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు బోయినిపెల్లి శ్రీధర్ రావు, డైరెక్టర్లు బియ్యాల హరిచరణ్ రావు, మౌనికా రావులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బోయినిపెల్లి శ్రీధర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు నేటి సమాజంలో సెల్ ఫోన్ , టీవీ లకు బానిస కాకుండా, తల్లిదండ్రులు చెప్పిన మాటలు వింటూ, గురువులు చూపిన దారిలో నడుస్తూ, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావలని సూచించారు. విద్యార్థులు భవిష్యత్తులో సమాజానికి సేవ చేసే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. నేటి పోటీ ప్రపంచంలో పిల్లలకు సరైన శిక్షణ ఇస్తూ, సత్ఫలితాలు వచ్చే విధంగా ప్రోత్సహిస్తున్నామన్నారు. అదేవిధంగా స్పోర్ట్స్ లో అకడెమిక్స్ లో, ఇతరత్రా కరిక్యులర్ ఆక్టివిటీస్ లో మన సూర్య పిల్లలు భయం లేకుండా ముందుండడం చాలా అభినందనీయమన్నారు., ఇందులో ముఖ్యంగా శివతాండవం, బాల రామాయణం, అమ్మ గొప్పతనం తెలిపే నాటిక, రైతులు , సైనికుల గొప్పతనాన్ని చూపిస్తూ చేయబడిన డాన్స్ లు ఆహుతులను ఎంతగానో అలరించాయి., ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు, బోయినిపెల్లి శ్రీధర్ రావు-రజిత, బియ్యాల హరిచరణ్ రావు, జువ్వాడి మౌనికాహరిచరణ్ రావు , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వైభవంగా రాములోరి కళ్యాణం

**సూర్య కోరుట్ల టౌన్**



హనుమాన్ జయంతి ని పురస్కరించుకొని పట్టణంలోని పలు ఆంజనేయ స్వామి ఆలయాల్లో జయ ంతి వేడుకలు ఘనంగా నిర్వహి ంచారు. సత్య అభయాంజ నేయ స్వామి దేవాలయంలో పట్టణ పురోహితులు పాలెపు రామకృష్ణ శర్మ వైదిక నిర్వహణలో సీతారామ కళ్యాణం, ఆంజనేయ స్వామికి 11,111 వడలతో అర్చన వైభవంగ నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే సంజయ్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నరసింగ రావు, తెలంగాణ మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఇరవత్తిని అనిల్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసి అన్న దానాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గడ్డమీది రాజన్న, హైకోర్టు అడ్వకేట్ గడ్డమీది వేణు, మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీది పవన్, గజం శంకర్, అన్నం అనిల్, జిందం లక్ష్మి నారాయణ, గెల్లా గంగాధర్, గెల్లా శ్రీనివాస్, శేర్ అనిల్,బెజ్జారపు రాజు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## వేస్ట్ టూ వండర్

### పక్షుల దాహం తీర్చేందుకు వినూత్న ఆలోచన!

**సూర్య, కోరుట్ల టౌన్:**



ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని పశుపక్షాదులు ఎండల తీవ్రతకు నీరు లభించక చనిపోయే ప్రమాదం ఉన్నం దున వేస్ట్ టు వండర్ అనే ఆలోచన కు మున్సిపల్ కమీషనర్ బట్టు తిరు పతి శ్రీకారం చుట్టారు. నిత్యం నిరుపయో గంగా పడవేసే ఖాళీ ప్లాస్టిక్ బాటిల్లు, ఖాళీ నూనె డబ్బాలను కత్తిరించి వాటిలో నీరు పోసి పక్షులు తాగే విధంగా పట్టణంలో ఉన్న నర్సరీలో ఏర్పాటు చేసే విధంగా ఆయన చర్యలు చేపట్టారు. పక్షుల దాహం తీర్చేందుకు వినూత్నఆలోచన చేసారు. అంతేకాకుండా రోడ్డుపై గల డివైడర్ల మధ్యలో నీటి కుండీలను ఏర్పాటు చేసి వాటికి బోర్డులను అమర్చి పక్షులు నీరు త్రాగే విధంగా ఏర్పాటు చేయడం జరిగింది. మరి కొన్ని చోట్ల పశువులు నీళ్లు తాగడానికి ప్రత్యేకంగా నీటితోట్టీ లను ఏర్పాటు చేసారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఇంట్లో ఉన్న పనికిరాని వస్తువులను పనికి వచ్చే విధంగా ఉపయోగించి పశుపక్షాదుల దాహం తీర్చే విధంగా తమ వంతు కృషి చేయాలని ఆయన కోరారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా ప్రాజెక్ట్ అధికారి:

**సూర్య మేడిపల్లి/బీమారం**



మండలంలోని గోవిదారం, మన్నెగూడెం, దమ్మన్న పేట్ గ్రామాలలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం రోజు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ మల్లేశం,విజయ భారతి లు సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వాహకులతో వారు మాట్లాడుతూ వరి ధాన్యం తూకం సీరియల్ ప్రకారం వేసి వెనువెంటనే వరి ధాన్యం బస్తాలు రైస్ మిల్లు లకు తరలించాలని,రైతుల నుండి పట్టా పాస్ బుక్,ఆధార్ కార్డు,బ్యాంక్ బుక్ జీరాక్స్ లను తీసుకొని ఓ పీ ఎం ఎస్ లో వివరాలు నమోదు చెయ్యాలని సూచించారు. వీరి వెంట ఏ పి ఎం అశోక్,సీ సీ రాజు,వి ఓ ఏ లు లాస్య,భార్గవి,రాజన్న లు అన్నారు.



# సమర్ధవంతంగా సర్వేలెన్సు విధులు నిర్వహించాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ - నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమీషన్ నిబంధనలను పాటించాలి**

**- ఎల్లంపల్లి, వేంనూరు చెక్ పోస్ట్ లను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

చెక్ పోస్ట్ వద్ద అధికారులు 24 గంటల పాటు అప్రమత్తంగా షిఫ్టుల వారీగా విధులు నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు. మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అంతర్గాంమండలంలోని ఎల్లంపల్లి, పాలకుర్తి మండలంలోని వేంనూరు వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెక్ పోస్ట్ వద్ద సీసీ కెమెరాలు 24 గంటలు పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని, 24 గంటల పాటు చెక్ పోస్ట్ వద్ద షిఫ్టుల విధానంలో అధికారులు విధులు నిర్వహించాలని,



పోలీస్ అధికారులు, సర్వేలైన్స్ బృందాలు సమన్వయంతో చెక్ పోస్ట్ వద్ద పకడ్బందిగా విధులు నిర్వహించాలని అన్నారు. ప్రతి వాహనాన్ని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, పై అధికారులు తనిఖీ చేసే సమయంలో రికార్డులు చూపించాలని, పకడ్బందిగా రికార్డ్ నిర్వహణ చేయాలని అన్నారు. చెక్ పోస్ట్ వద్ద తనిఖీలలో నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని, జప్తు చేసిన నగదును రిజిస్టర్ లో నమోదు చేసి సంబంధిత వ్యక్తులకు రసీదు తప్పనిసరిగా అందజేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట అంతర్గం, పాలకుర్తి తహసిల్దార్లు, ఎంపిడీఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ తగిలి మహిళ మృతి

**సూర్య మంథని రూరల్**



ఉపాధి హామీ పనికి వెళ్లి వడదెబ్బ తగిలి మృతి చెందిన అక్కపాక లక్ష్మి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదు కోవాలని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు మంథని మండలం విలోచవరం గ్రామానికి చెందిన అక్కపాక లక్ష్మి మంగళవారం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులకు వెళ్ళి వడదెబ్బ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న జిల్లా పరిషత్ చైర్మన్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఉపాధి కోసం వెళ్లి వడదెబ్బతో మృతి చెందిన లక్ష్మీ కుటుంబానికి ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆయన కోరారు

## కలెక్టర్‌కు వినతి

**సూర్య-పెద్దపల్లి టౌన్**



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పరిధిలోని శాస్త్రినగర్ వద్ద గల తెలంగాణా సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏప్రిల్ 19న ఫుడ్ పాయిజన్, ఘటనలో 25మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వారిని అత్యవసర చికిత్స నిమిత్తం సుల్తానాబదు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇంచార్జీ ప్రిన్సిపల్ నిర్లక్ష్యం కారణంగా విద్యార్థుల జీవితాలు ప్రమాదంలో పడ్డట్లు మా విచారణలో తేలింది అని అన్నారు. కావున, మీరు వెంటనే స్పందించి ఘటనకు కారణమైన ఇంచార్జ్ ప్రిన్సిపల్ రామస్వామి, కేర్ టేకర్ నరేందర్ మరియు కాంట్రకటరు, వంట సిబ్బందిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా కాంట్రాక్టరు లైసెన్స్ రద్దు చేయాలని కోరుతున్నాము. లేనిపక్షంలో ఏబివిపి ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్, జోనల్ ఇంచార్జ్ అరవింద్ తదితరలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యకర్తల అభీష్టం మేరకు నిర్ణయాలు ఉండాలి

**సూర్య-పెద్దపల్లి టౌన్**



బీఆర్ఎస్ నాయకత్వం కార్యకర్తల అభీష్టం మేరకు నిర్ణయాలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యుడు, సీనియర్ నాయకుడు కొంకటి లింగ మూర్తి అన్నారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిన వారికే ఎంపీ అభ్యర్థులుగా అవకాశం ఇస్తే పార్టీ శ్రేణులు ఉత్సాహం చూపడం లేదని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిదిలో 4 లక్షలకు పైగా మాదిగల ఓట్లున్నాయని, తనకు అవకాశం ఇస్తే మాదిగ జాతి మద్దతు ఇస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఇప్పటికైనా అధిష్టానం పునపరిశీలన చేసి మాదిగ బిడ్డనైన తనకు పెద్దపల్లి ఎంపీ బీ ఆర్ ఎస్ టికెట్ ఇవ్వాలని కోరారు. సమావేశంలో రేణికుంట్ల సతీష్ ఉన్నారు.

## ఇంటి నిర్మాణ అనుమతి పై విచారణ

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలం లోని రాఘవపూర్ గ్రామానికి చెందిన ఏనుగుల శారద ఇంటి అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఆ స్థలం పై న విద్యుత్ వైర్లతో పాటు సర్వే నంబర్ లో తేడా ఉందని , అను మతులు లేకుండా షెడ్ నిర్మాణం చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. దీనిపై డి ఎల్ పి వో వేణుగోపాల్ , ఎంపీవో విచారణ చేశారు. ఈ సందర్భంగా వారు షెడ్ నిర్మాణం తొలగించి, డిటిసిపిలో దరఖాస్తు చేసుకోవాలని, అలాగే అనుమతి రాకుండా ఇంటి నిర్మాణాలు చేపట్టరాదని దరఖాస్తుదారునికి సూచించారు . వారి వెంట ఎంపీటీసీ తోట శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఆడెపు వెంకటేశం కార్యదర్శి శ్రీధర్ లు ఉన్నారు.

## జాతీయ సేవా పథకంలో భాగంగా ఉచిత వైద్య శిబిరం



**సూర్య తంగళ్లపల్లి**



జిల్లెల్ల గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల నాలుగో సంవత్స రం విద్యార్థులు జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం 5వ రోజులో భాగంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా 150 మందికి షుగర్, బిపి మరియు రక్త పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం, విద్యార్థులు ఇంకుడుగుంతలు శుభ్రం చేపట్టారు. ప్రతి నీటి బొట్టు అమూల్య మైనదని, ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టుకోవా లని, ఈ వేసవికాలంలో సంరక్షణ కార్యక్రమాలు చేపడితే రానున్న వర్షాకాలంలో సత్ఫలితాలు ఇస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాఎం జి.శ్రీదేవి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాఎంటి.అరుణ్ బాబు, శ్రీమతి కే.భవ్య శ్రీ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చదువు, ఆటలతో పిల్లల్లో సంపూర్ణ వికాసం

**- శ్రీరాంపూర్ ఎంఈఓ టి. సురేందర్ కుమార్.**





**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలు చదువుతో పాటు ఆటల్లో ముందుండాలని, దీంతో వారిలో సంపూర్ణ వికాసం సాధ్యమవుతుందని కాల్వ శ్రీరాంపూర్ ఎంఈఓ టి. సురేందర్ కుమార్ అన్నారు. మంగళవారం ఆయన కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పిల్లలు సమయం వృధా చేసుకోకుండా పాఠశాలలో చెప్పిన పాఠాలను ఇంటి వద్ద చక్కగా చదువుకోవాలని సూచించారు. పిల్లల తల్లిదండ్రులు కూడా ఇంటివద్ద తమ పిల్లల విద్య పట్ల జాగ్రత్త వహించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. పాఠశాల వార్షికోత్సవంలో చిన్నారులు ఉత్సాహంతో గంతులు వేశారు. పిల్లల నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎల్ ఎన్ మండల నోడల్ అధికారి మహేష్, హెచ్ఎంలు నరెడ్ల సునీత, ఈర్ల సమ్మయ్య, ఎడ్ల విజయలక్ష్మి, చెన్నూరి భారతిలతో పాటు విద్యార్థినీ, విద్యార్థులు, పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు, పలువురు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య.





**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశా లల్లోనే చదివించాలని ప్రధానోపా ధ్యాయులు ముంజాల హరికృష్ణ గౌడ్ అన్నారు.మండలం లోని గంగారం ప్రాథమిక పాఠశాలలో సోమవారం సాయంత్రం విద్యార్థిని విద్యార్థులచే మెగాఫెస్ట్ (Mega టవర్) పేరుతో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు అద్భుతమైన పాటలు, ఆటలు,డ్యాన్స్ లు, వివిధ రకాల ప్రాజెక్ట్ లు రెస్పిరేటరీ సిస్టం,అగ్రికల్చర్ టూల్స్, టైప్స్ ఆఫ్ హౌసెస్, సోలార్ సిస్టం, ట్రాఫిక్ రూల్స్-ప్రమాదాల నివారణ,తెలంగాణ రాష్ట్రం ప్రాంతాలు-వివరణ వంటివి ఆంగ్లం లో వివరించి ఔరా అనిపించారు..ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ముంజాల హరికృష్ణ గౌడ్ మాట్లాడుతూ పిల్లల ఇష్టాలకు అనుగుణంగా వారని ప్రోత్సహించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ బడి పథ ద్వారా అన్ని వసతులు ఏర్పడుతున్నవని ,విద్యార్థులకు విజ్ఞతతో పాటు ఆటలు,పాటలు నేర్పించడం జరుగుతుందని, చదువులో అద్భుతంగా రాణించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల ప్రతిభను చూసి తల్లిదండ్రులు మురిసిపోయారు..ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు సంతోష్ కుమార్,వివో ఏలు ఈర్ల సుజాత,విట్టం సృజన, బండారి సుమలత అంగన్‌వాడీ కార్యకర్త జ్యోతి మేడం మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి మంగళవారం 11 నామినేషన్లు దాఖలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి పార్లమెంటు స్థానానికి మంగళవారం 11 నామినేషన్లు దాఖలు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. స్వతంత్ర అభ్యర్థులుగా దూడ మహిపాల్ (రెండవ సెట్) , తాళ్లపల్లి నరేష్ , రాచర్ల రాజేశం, ఇరికిల్ల రాజేష్, కట్కూరి సందీప్ (రెండవ సెట్) , సోల్లు రంజిత్ , యువతరం పార్టీ అభ్యర్థిగా చిలుక ఆనంద్, పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా (డెమోక్రటిక్) అభ్యర్థిగా మోతె నరేష్ (రెండవ సెట్), అలియన్స్ ఆఫ్ డెమోక్రాటిక్ రిఫామ్స్ పార్టీ అభ్యర్థిగా అంబోజు సుమలత, బి.ఎస్.పి పార్టీ అభ్యర్థిగా ఇరుకుల్ల రాజు నర్సయ్య , సోషలిస్ట్ పార్టీ (ఇండియా) అభ్యర్థిగా ములకల కనకయ్య తలా ఒక సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారని, ఇప్పటి వరకు ఐదు రోజులు కలుపుకొని ముప్పై మూడు మంది అభ్యర్థులు 42 సెట్ల నామినేషన్ లు దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కలెక్టర్ ముజామిల్ ఖాన్ తెలిపారు.

## విధులలో అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవు

**- ఆర్.డి.ఓ. హనుమానాయక్**

**సూర్య మంథని రూరల్**



లోక్ సభ ఎన్నికలలో భాగంగా ఏర్పాటు చేసిన ఎక్లాస్పూర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్టు ను అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఆర్.డి.ఓ మంథని హనుమా నాయక్ తనిఖీ చేసి విధుల్లో అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవని చెక్ పోస్టు సిబ్బందికి తగు సూచనలు జారీ చేసారు. చెక్ పోస్ట్ లో నియమించబడిన సిబ్బంది విధులలో అశ్రద్ధ వహిస్తే నిభందనల ప్రకారం చర్యలు తీసుకుం టామని తెలిపారు. ప్రతీ 8 గంటలకు ఒక టీం చొప్పున మొత్తం (3) టీం లను ఏర్పాటు చేయడం జరిగిందని అట్టి టీం లో ఒక మేజిస్ట్రేట్ స్థాయి అధికారి, ఒక హెడ్ కానిస్టేబుల్, ఇద్దరు పోలీసు కానిస్టేబుల్ లను, ఒక ఫారెస్ట్, ఒక అబ్కారి పోలీసు కానిస్టేబుల్ లను షిఫ్ట్ వారిగా నియమించడం జరిగిందని తెలిపారు. భద్రతా నిమిత్తమై ప్రతీ చెక్ పోస్ట్ లో సి.సి. టి.వి. కెమెరాలను అమర్చడం జరిగిందని తెలిపారు. చెక్ పోస్ట్ వద్ద త్రాగు నీటి సదుపాయం, కూలర్ ల ఏర్పాటు ను పరిశీలించారు. చెక్ పోస్ట్ సిబ్బంది జిల్లా సరిహద్దు నుండి వచ్చి పోయే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని నియమించబడిన సిబ్బంది 24 గంటలు చెక్ పోస్ట్ లో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

# రైతులను మోసం చేసిన కాంగ్రెస్ కు రైతుల ఓట్లు అడిగే హక్కు లేదు

**- బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

డిసెంబర్ కల్లా రైతుకు రెండు లక్షల రుణ మాఫీ వడ్లకు 500 బొనస్ , ఎకరాకు 15 వెలు రైతు భరోసా ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చాక మొండి చెయ్యి చూపి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి రైతుల ఓట్లు అడిగే హక్కు లేదని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కొండపల్లి శ్రీధర్ రెడ్డి దుయ్యబట్టారు.బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చొప్పదండి ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి అధ్యక్షతన గంగాధర మండల కేంద్రంలో జరిగిన కరీంనగర్ పార్లమెంటు రైతు సమ్మేళనం లో ఆయన మాట్లాడుతూ 77 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో రైతుల భూములను పాస్ బుక్కులో నమోదు చేయని కాంగ్రెస్ తెరాస పార్టీ అభ్యర్థులు గ్రామ గ్రామాన ముక్కు భూమికి రాసి ముందు ప్రజలకు క్షమాపణలు చెప్పాలన్నారు.రైతులకు చెందవలసిన కోట్లాది రూపాయల యూరియా ను సాక్షాత్తు నాటి



కాంగ్రెస్ నాయకుడు ప్రధాని పీవీ నరసింహా రావు కుమారుడుయూరియా కుంభకోణం కు పాల్పడి జైలుకు వెళ్లిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ కి ఉన్నదన్నారు.వర్షాకాలం పండిన వడ్లకి డిసెంబర్ నెలలో 500 బోనస్ ఇస్తానని రెండు లక్షల రుణ మాఫీ చేస్తాననిచెప్పి ఇప్పుడు మొండి చెయ్యి చూపిన కాంగ్రెస్ పార్టీ కి ఓట్లు ఎందుకు వేయాలో జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ కుమార్ కు మూడు లక్షల మెజారిటీ తో గెలిపించేలా బీజేపీ కిసాన్ మోర్చా శ్రేణులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి మూగ జయశ్రీ బీజేపీ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, నాయకులు పెరుక శ్రవణ్, అన్నాడి రాజిరెడ్డి, కృష్ణస్వామి, కోడిపల్లి గోపాల్ రెడ్డి, సత్తు తిరుమల రెడ్డి, కరివేద మహిపాల్ రెడ్డి, మోతే గంగారెడ్డి, చింతపల్లి మోహన్ రావు,వైద రామానుజం, ఉప్పు రాంకిషన్, తుం నారాయణ ,కొలా అశోక్, రెండ్ల రాజిరెడ్డి, రేకుల రవీందర్ రెడ్డి, ఒంటెల కరుణాకర్ రెడ్డి రెండ్ల శ్రీనివాస్, సమ్మిరెడ్డి, సుద్దాల రవీందర్ రెడ్డి, మల్యాల వినయ సాగర్, సత్యనారాయణ రెడ్డి, తాళ్ళ రాజశేఖర్, దేశెట్టి శ్రీనివాస్, పెంచల రాములు, ఆకుల మనోహర్, కట్ల శ్రీనివాస్, రాజిరెడ్డి, గుర్రం కమలాకర్ రెడ్డి, దాసరి ఆంజనేయులు, తుం కరుణాకర్, పేరుక మహేష్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.



## కొప్పుల గెలుపు కొరకే సంకల్ప ప్రతిజ్ఞ

**సూర్య జూలపల్లి**

పెద్దపల్లి లోక్ సభ బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొప్పుల ఈశ్వర్ గెలుపే లక్ష్యంగా గ్రామ మహిళలచే సంకల్ప ప్రతిజ్ఞ చేయించినట్లు మారం తిరుపతి యాదవ్ తెలిపారు. మండల కేంద్రంలోని మందోట ప్రాంతంలో మంగళవారం గ్రామ మహిళలచే కొప్పుల ఈశ్వర్ గెలుపు కొరకు సంకల్ప ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ ప్రారంభించి సంకల్ప ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా మారం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ... జూలపల్లి మండల బిడ్డ ఐన కొప్పుల ఈశ్వర్ ను గెలిపించి పార్లమెంటుకు పంపాలని కోరారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలు నెరవేరాలంటే బిఆర్ఎస్ పార్టీ నుండి కొప్పుల ఈశ్వర్ ను గెలిపించాలని కోరారు. కొప్పుల గెలుపుతోనే పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మారం వెంకటరమణ, మల్లెత్తుల కనకయ్య, అమరగాని శ్రీనివాస్, మల్లెత్తుల నర్సయ్య గ్రామ మహిళలు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాలు తరుగు పేరుతో రైతులను ఇబ్బందులు పెట్టొద్దు.

**- మిల్లర్లు ధాన్యాన్ని తొందరగా అన్ లోడ్ చేయించాలి.**

**- అడిషనల్ కలెక్టర్ ఖీమ్యా నాయక్**

**సూర్య కోనరావుపేట**



తాలు తప్ప తరుగు పేరుతో రైతులను ఎటువంటి ఇబ్బందులు పెట్టొద్దని,మిల్లర్లు ధాన్యం లోడ్లను తొందరగా అన్ లోడ్ చేయించా లని అడిషనల్ కలెక్టర్ ఖీమ్యా నాయక్ మిలర్లను ఆదేశించారు. మంగళవారం కోనరావుపేట మండలం కొలనూరు శివారులోని సరస్వతి, కనగర్తి శివారులోని కనకదుర్గ,మారుతి పారా బాయిల్డ్ రైస్ మిల్లులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తూకంలో పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు.ధాన్యాన్ని వెంట వెంటనే దించుకొని లారీల కొరత లేకుండా చూడాలన్నారు. గడువులోగా రబీ సీజన్ సీఎంఆర్ ప్రభుత్వానికి అందజేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల ద్వారానే ధాన్యాన్ని దించుకోవాలని,దళారుల వద్ద ధాన్యాన్ని కొనుగోలు చేయొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డీఎస్ఓ జితేందర్ రెడ్డి,సివిల్ సప్లై డీఎం జితేందర్ ప్రసాద్, డీటీసీఎస్ రవీంద్ర చారి,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఆ దిశగా పయనించాలి

**- తాహసిల్దార్ ఏం.ఏ. ఖయ్యూం.**





**సూర్య,రాయికల్**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఎన్నుకొని ఆ దిశగా పయనించాలని తహసిల్దార్ ఏం.ఏ.ఖయ్యూం అన్నారు.స్థానిక పట్టణం లోని విశ్వశాంతి ఉన్నత పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది.ఇట్టి కార్యక్రమానికి రాయికల్ తహసిల్దార్ ఏం.ఏ.ఖయ్యూం హాజరయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన జానపద,భక్తి, సాంస్కృతిక, సాంప్రదాయ నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా తాహసిల్దార్ ఖయ్యూం మాట్లాడుతూ విద్యార్థులను విద్యా రంగం పరంగా కాకుండా కళల పరంగా రాణించే విధంగా తీర్చిదిద్దిన పాఠశాల యాజమాన్యాన్ని ఆయన అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాలలో చదివిన 2002-03 విద్యా సంవత్సరానికి పాఠశాల విద్యను అభ్యసించిన పదవ తరగతి విద్యార్థులు పేద విద్యార్థి కొడిమ్యాల రుచిత అనే విద్యార్థికి ఆమె విద్య ఖర్చుల నిమిత్తం రూ.15000 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులను,పాఠశాల యాజమాన్యాన్ని అతిథులు అభినందించారు.ఈ కార్యక్రమంలో పాటశాల ప్రిన్సిపాల్ మచ్చ గంగాధర్ లలిత, విద్యన్వేశ్,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు,ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వాసరి రవి,కడ కుంట్లా జగదీశ్వర్,సంయుక్త కార్యదర్శి సురేష్, ఉపాధ్యక్షులు సాయి కుమార్,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఐదుగురు ఆర్టీసీ ఉద్యోగుల సస్పెండ్...!?

**సూర్య, హుజురాబాద్:**

హుజురాబాద్ ఆర్టీసీ డిపో పరిధిలోని ఐదుగురు ఉద్యోగులను ఉన్నతాధికారులు సస్పెండ్ చేసినట్లు తెలిసింది. హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీకాంత్ ఏసిబి కి పట్టుబడ్డ నేపథ్యంలో డిపోలో డిప్యూటీ ఆర్ఎం భూపతిరెడ్డి విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టిన అనంతరం ఆరుగురు ఆర్టీసీ ఉద్యోగులను ఆర్ఎం కు అటాచ్ చేశారు. కాగా విచారణ అనంతరం సూపరింటెండెంట్ సురేందర్, ఏడిసి రాజమణి, బుకింగ్ కంట్రోలర్ బి. వెంకటయ్య, వెల్ఫేర్ కమిటీ సభ్యులు సిహెచ్ రవీందర్, హెల్పర్ జాఫర్లను సస్పెండ్ చేసినట్లు తెలిసింది. మరో ఉద్యోగి కే. స్వామి పై ఇంకా నిర్ణయం తీసుకోలేదని తెలిసింది. ఇదిలా ఉండగా విజిలెన్స్ అధికారుల విచారణలో మరో నలుగురు ఉన్నట్లు కార్మికులు అనుకుంటున్నారు. నిజానిజాలపై ఈ విషయంపై ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించాల్సి ఉంది.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు నాయకులు

**09 సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ డిసిసి ఆఫీస్ లో తిమ్మాపూర్ మాజీ ఎంపీపీ కుంట రాజేందర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు రామకృష్ణ కాలనీ రెడ్డి సంఘం అధ్యక్షులు దావు సంపత్ రెడ్డి మాన్ కొండూరు శాసనసభ్యులు డా.కవ్వంపెల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సుధాగోని లక్ష్మీనారాయణ గౌడ్, మండలాధ్యక్షులు రమణారెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాచర్ల అంజయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ విప్ ఆరేపల్లి మోహన్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మామిడి అనిల్, ఎస్సీ సెల్ మండలధ్యక్షులు రెడ్డి గాని రాజు ,గ్రామశాఖ అధ్యక్షులు అలవాల కుమార్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు బుద్ధారం శ్రీనివాస్ ,సిరికొండ కొండలరావు, కొమ్మల మల్లారెడ్డి ,మాచర్ల శ్రీనివాస్ గౌడ్, గుండి భూమయ్య, వెలుప్ప భూపతి ,అల్వాల అనిల్, గంగు నరేష్, అలవాల సంపతి, అలవాల అనిల్, కుమ్మర విజేందర్ రెడ్డి, రావుల శ్రీధర్ ,తేలికొండ రాము, గంధం రాజు మొదలైన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తడగొండలో ఘనంగా ఎల్లమ్మ బోనాలు

**సూర్య బోయినపల్లి..**

బోయినపల్లి మండలం తడగొండలో గౌడ కులస్తులు మంగళవారం ఎల్లమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. గౌడ కులస్తుల కులదైవమైన ఎల్లమ్మ తల్లి సిద్ధోగాన్నీ గత మూడు రోజులుగా నిర్వహిస్తున్నారు. ఎల్లమ్మ సిద్ధోగంలో భాగంగా మంగళవారం ఎల్లమ్మ తల్లికి బోనాలు మహిళలు ఉపవాసంతో ఇంటికి ఓ బోనం చొప్పున నెత్తిన పెట్టుకొని డప్పు చప్పుల్ల మద్య భైండ్ల పూజరుల విన్యాసాల మద్య యువకుల నృత్యాలతో ఎల్లమ్మ ఆలయానికి చేరుకుని నైవేద్యం సమర్పించారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**సూర్య ముత్తారం**



పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి. ముత్తారం మండలం పారుపల్లి గ్రామానికి చెందిన పూసల మధునయ్య 43, అతని భార్య పూసాల సంధ్య అప్పుల బాధతో ఈనెల 12 తారీఖున పురుగుల మందు తాగారని కొడుకుకు తెలపడంతో చికిత్స కోసం హుటాహుటిన మంథని లోని దవాఖానకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాదు గాంధీ హాస్పిటల్ కు తరలించగా పూసాల సంధ్య ఈనెల 18 తారీఖున ఆస్పత్రి నుండి డిశ్చార్జ్ ఐయి ఇంటికి చేరుకుంది. పూసాల మధునయ్య చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం దాదాపు నాలుగు గంటల ఇరవై నిమిషాల సమయంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు, ఎస్సై మధుసూదన్ రావు తెలిపారు. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ ఉత్సవాలు

**సూర్య, రాయికల్ 2**



రాయికల్ పట్టణంలోనీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వికసిత వార్షికోత్సవ వేడుకలు స్థానిక ఆర్ఆర్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, కరాటే,పిరమిడ్,ఆటలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు,యూకేజీ పూర్తయిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్ అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జే. తిరుపతి రావు ప్రిన్సిపాల్,జే. వేణుగోపాల్ రావు మాట్లాడుతూ పాఠశాలలో క్రమశిక్షణతో కూడిన విద్య నేర్పిస్తూ, విద్యార్థులను తాము ఎంచుకున్న లక్ష్యాల దిశగా రాణించేలా కృషి చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి అనంతరం స్పోర్ట్స్ మీట్లో భాగంగా క్రీడల్లో రాణించిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు ప్రధాన ఉత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కమీషనర్ కు పూలమొక్కతో స్వాగతం పలికిన డీపీఆర్ఓ శ్రీధర్

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామివారి దర్శనానికి మంగళవారం విచ్చేసిన దేవాదాయ, సమాచార, పౌర సంబంధాల శాఖ కమీషనర్ హనుమంతు రావు ను జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారి వంగరి శ్రీధర్ మర్యాద పూర్వకంగా కలిసి, పూల మొక్కను అందజేసి ఘనంగా స్వాగతం పలికారు



ప్రతి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

బుధవారం 24 ఏప్రిల్ 2024




# ఎంపీ ఉంటే ఏ పని అయినా అవుతుంది

## - కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు.. - నా గెలుపుకు సహకరించినట్లు ఎంపీ గెలుపుకు కృషి చేయాలి..

### - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం..

**సూర్య బోయినపల్లి**

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి భారీ మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సైనికులకు చేయాలని అప్పుడే చొప్పదండి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని చొప్పదండి ఎమ్మెల్యే మెడిపల్లి సత్యం అన్నారు. బోయినపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు జరగగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు పార్టీలోకి మాజీ సర్పంచులు ఎంపీటీసీలలతో పాటు యువకులు దాదాపు మూడు వందల కు పైగా కాంగ్రెస్ లో చేరారు. అనంతరం మేడిపల్లి సత్యం మాట్లాడుతూ పార్టీలక తీతంగా తన గెలుపుకు సహకరించిన విధంగానే ప్రతి ఒక్కరు కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించేందుకు సహకరించాలని చొప్పదండి నియోజకవర్గం నుండి భారీ మెజారిటీ ఇవ్వాలని అన్నారు. బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత సిలిండర్ 1200 పెంచారనీ 2 కోట్ల ఉద్యోగాలు ఇవ్వలేదనీ మతాల పేరుతో చిచ్చు



పెడుతుందని మళ్లీ బిజెపి ప్రభుత్వం వస్తే ముస్లింలకు పంచి ఇస్తారని తెలిపారు. మోడీ వస్తె అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మార్చుతారనీ అన్నారు. 10 ఏళ్లు కాంగ్రెస్ అధికారం లో ఉం టుంది., సంక్షేమ పథకాలను అమలు చేస్తాం అని అన్నారు. ఆర్ గ్యారెంటీలు త్వరలో నమోదు చేస్తామని ఆగస్టు తర్వాత రెండు లక్షల రుణమాఫీ చేస్తామని అన్నారు. కరీంనగర్ ఎంపీ ని గెలిపిస్తే 3500 ఇళ్లతో పాటు అదనంగా 5000 నియోజకవర్గానికి తీసుకెళ్తానని అన్నారు. 10 ఏళ్లు మొడి కేసిఆర్ కు అధికారం ఇస్తే పేదోళ్ళ బ్రతుకులు మారలేదుఅనిఅన్నారు. గత ఎమ్మెల్యేలు నీళ్ళు ఇవ్వలేని పరిస్థితి ఉండేదని కానీ నేను ప్రాజెక్టు లలో నీలు లేకున్నా పంటలకు కోట్లాది నీలు తెచ్చనని అన్నారు. ఇంత కరువు కాటకంలో సైతం 99 శాతం పొలాలకు నీళ్లు అందించామని అన్నారు. మెజారిటీ వస్తె ప్రభుత్వం లో గుర్తింపు ఉంటుందనీ కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీలో కొత్త పాత తేడా ఉండదనీ సమాన గౌరవం ఉంటుందనీ తెలిపారు. స్థానిక సంస్థ ఎన్నికలు ఉంటాయి శ్రమకు తగ్గ ఫలితం ఉంటుందనీ అన్నారు. నిరుపేద కార్యకర్తలకు ఆర్థికంగా కూడా ఆదుకుంటామని తెలిపారు.

ఎంపీ ఉంటే ఏ పనీయయిన అవుతుంద నీ తెలిపారు.

బీజేపీ కి ఉన్న సోషల్ మీడియాకు దీటుగా కాంగ్రెస్ కార్యకర్తలు స్పందించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి ,మండల పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి ,మాజీ జెడ్పిటిసి పులి లక్ష్మి పతి గౌడ్ ,నాయకులు జంగం అంజయ్య, ఏనుగుల కనకయ్య, కట్ట లచ్చయ్య ,బోయిని ఎల్లేష్ ,నాగుల వంశి , శాలివాహన శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

# పీహెచ్ సీని సందర్శించిన కలెక్టర్

**సూర్య తంగళ్లపల్లి 02**



నేరెళ్ల పీహెచ్ సీని కలెక్టర్ అనురాగ్ జయంతి సందర్శించారు. ఈ సందర్భంగా దవాఖానకు వస్తున్న ఓపీ వివరాలు తెలుసుకున్నారు. ఆరోగ్య మహిళా కింద ఎంత మందికి పరీక్షలు చేశారు?వారికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని డాక్టర్ ను అడిగారు. అనంతరం దవాఖానకు నిత్యం ఎంత మంది రోగులు వస్తున్నారు?వారికి ఏ ఏ పరీక్షలు చేస్తున్నారు,వడ దెబ్బ కేసులు ఏమైనా నమోదు అయ్యాయా అని అడిగి తెలుసుకున్నారు.ఓఆర్ఎస్ పాకెట్స్ నిల్వల వివరాలు సేకరించారు.అనంతరం క్యాన్సర్,బీపీ,షుగర్ పేషంట్స్ ఎవరైనా ఉన్నారా వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు.గత నెలలో ఎన్ని డెలివరీలు అయ్యాయని తెలుసుకోగా, 23 అయ్యాయని, 14 ప్రభుత్వ ఆసుపత్రిలో, 9 ప్రైవేటు ఆసుపత్రిలో అయినట్లు వైద్యులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.కలెక్టర్ వెంబడ డీఎంహెచ్ఓ సుమన్ మోహన్ రావు, డిప్యూటీ డీఎంహెచ్ఓ రజిత, ప్రోగ్రామ్ ఆఫీసర్ ఉమాదేవి,డీడీఎం కార్తీక్, మెడికల్ ఆఫీసర్ రేఖ,ఎంఎల్ హెచ్ పీ ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి నివారణ పై సమావేశం..

### - డిపిఓ వీర బుచ్చయ్య..

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయములో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య ఆధ్వర్యములో మంగళవారం సమావేశంలో కార్యదర్శులు, ఈ పంచాయతి ఆపరేటర్లు తో మాట్లాడుతూ నీటి ఎద్దడి నివారణ గురించి, పి డి ఐ డిమాండ్ ఫిగ్జేషన్ గ్రామాల్లో 100% ఇంటి పన్ను వసూలు చేయాలని, గ్రామాలలో వ్యాపారస్తుల ట్రేడ్ లైసెన్స్ లను రెన్యూవల్ చేయించాలని, గ్రామాల వారిగా అభివృద్ధి పనులకు సంభందించిన నివేదికలు పంపించుటకు తెలిపినారు,ఉపాధి హామీ పనులపై లేబర్ మొబైలైజేషన్ అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై సమావేశం ఏర్పాటు చేసి సూచనలు జారీ చేసి యున్నారు. ఇట్టి కార్యక్రమం లో ఎంపిడిఓ బి జయశీల , ఎంపీఓ గంగా తిలక్ ,డి పి యం సురేష్ అన్ని గ్రామాల పంచాయతి కార్యదర్శులు, ఈ పంచాయతి ఆపరేటర్లు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ తల్లీ ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ వుండాలి.

### - ఎమ్మెల్యే కవ్వంపల్లి మొక్కులు.





**సూర్య ఇల్లంతకుంట**

మండలంలోని రేపాక గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ సిద్దోగ కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఎల్లమ్మ తల్లీ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండి ప్రజలు అభివృద్ధి చెందేలా చూడాలని మొక్కతూ కోరారు. మంగళవారం ఎల్లమ్మ తల్లీ ఆలయం ఆవరణలో గత నాలుగు రోజులుగా వివిధ రకాల పూజలు కొనసాగగా, చివరగా సిద్దోగం కార్యక్రమంలో భాగంగా గ్రామస్థులు ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రజా పాలన ముందుకు సాగుతుందని,అందులో బాగాంగానే అరు గ్యారంటీలు అమలు, రానున్న రోజుల్లో రూ.2 లక్షల రుణ మాఫీ చేయనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే ను,ఎంపిపి ఉట్కూరి వెంకటరమణారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూంపల్లి రాఘవరెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్, ఎంపిటిసి కథ సుమలత మల్లేశం లను ఆలయ కమిటీ సభ్యులు శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్మణ్,గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ సిద్ధోగంలో పాల్గొన్న బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి

**సూర్య వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజు పల్లిలో జరుగుతున్న శ్రీ రేణుకా దేవి (ఎల్లమ్మ) జమదగ్నిల సిద్ధోగ మహోత్సవంలో బీఆర్ఎస్ సీని యర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి గౌడ సంఘం అధ్యక్షులు నాగుల శంకర్ గౌడ్,ఉపాధ్యక్షులు విక్కుర్తి మధు గౌడ్, కార్యదర్శి జవ్వాజి నరేందర్ గౌడ్, కోశాధికారి విక్కుర్తి సాయి బాబు గౌడ్, ప్రధాన కార్యదర్శి విక్కుర్తి శ్రీనివాస్ గౌడ్ మ్యాకల శ్రీనివాస్,బుర్ర శేఖర్, సతీష్ రెడ్డి, బాలయ్య గౌడ్, సంతోష్ రెడ్డి, పురుషోత్తమ్, జనార్ధన్ రెడ్డి, అంజయ్య,పర్శరాములు గౌడ్, మహేందర్, సురేష్ం గౌడ సంఘం సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో భక్తులకు పండ్లు పంపిణీ

**సూర్యవేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో నిర్వహించిన హనుమాన్ జయంతి (చిన్న)ని పురస్కరించుకొని మంగళవారం కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో హనుమాన్ భక్తులకు పండ్లు పంపిణీ చేశారు. హనుమాన్ భక్తులకు పండ్లు పంపిణి చేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,వేములవాడ మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, నాయకులు పులి రాంబాబు,ముప్పిడి శ్రీధర్, దూలం భూమేష్ గౌడ్, కూరగాయల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# అనుపురం జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు వార్షిక ఫలితాల పత్రాల పంపిణీ



**సూర్య వేములవాడ టౌన్**



వేములవాడ రూరల్ అనుపురం గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో ఎస్సే టు వార్షిక ఫలితాలను విద్యార్థులకు పంపిణీ చేసి విద్యార్థులు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమావేశమును ప్రధానోపాధ్యాయులు గడదాసు విట్టల్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సమావేశంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు మాట్లాడారు ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి విద్యార్థుల ప్రగతిని పరిశీలించండి పాఠశాల బలోపేతానికి తోడ్పడండి అని అన్నారు పాఠశాలలో కంప్యూటర్ విద్య వ్యాయామ విద్య లాబరేటరీ అనేక మౌలిక సదుపాయాలు కలవు అన్ని సబ్జెక్టుల విషయాన్ని నీపుణులు అయిన ఉపాధ్యాయులు కలరుకావున విద్యార్థులు అందరినీ పాఠశాలలో చేర్పించండి అని తల్లిదండ్రులను కోరారు ఈ సమావేశంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శ్రీమతి లహరి పాఠశాల ఉపాధ్యాయులు కవిత దేవేందర్ పద్మ మాన్వాడ శంకర్ రజిత లక్ష్మి లక్ష్మీనారాయణ తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నిర్దేశిత గడువులోగా స్కూల్ యూనిఫాం క్లాత్ అందించాలి కలెక్టర్ అనురాగ్ జయంతి

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్లపల్లి మండలంలోని టెక్స్ టైల్ పార్కులో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కుట్టించే స్కూల్ యూనిఫాం క్లాత్ ఉత్పత్తి చేసే వస్త్ర పరిశ్రమలో కలెక్టర్ అనురాగ్ జయంతి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా దారం నుంచి మొదలుకొని బట్ట ఉత్పత్తి వరకూ వివిధ దశలు క్షుణ్ణంగా పరిశీలించారు. బట్ట తయారీని క్షేత్ర స్థాయిలో పరిశీలించి, నాణ్యతను తెలుసుకున్నారు. కార్మికులతో మాట్లాడి తయారీ పై మరిన్ని వివరాలు తెలుసుకొని, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ స్కూల్ యూనిఫాం క్లాత్ ఉత్పత్తి చేయాలని సూచించారు. గడువులోగా క్లాత్ ను కుట్టించేందుకు అందించాలని ఆదేశించారు.ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో చదివే విద్యార్థులకు మొత్తం 1,15,816 యూనిఫాంలు కుట్టించనున్నారు.మహిళా సంఘాల బాధ్యులు 768 మందికి ఉపాధి లభించనుంది.కలెక్టర్ వెంబడ టెక్స్టైల్ ఆర్డీడీ అశోక్ రావు, ఏడీ సాగర్, డీఆర్డీఓ శేషాద్రి, డీఈఓ రమేష్ కుమార్ తదితరులు ఉన్నారు.



# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

## - వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

## - వాయుపుత్రుడిలా వాయు వేగంతో విజయం వైపు దూసుకెళ్లాలి -మనాలి రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**
చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా మంగళ వారం రామగుండం నియోజకవర్గం లో ఆధ్యా త్మిక శోభ నెలకొంది. తెల్లవారుజాము నుంచే ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు మొక్కులు చెల్లించుకుంటూ ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఈ మేరకు నగరంలోని 21వ డివిజన్ సండే మార్కెట్ లో ఏర్పాటు చేసిన హనుమాన్ జయంతి వేడుకలలో ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కార్పొరేటర్ సలీం బేగ్, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు.



ఈ సందర్భంగా రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో, ఉండాలని, నియోజక వర్గంలోని ప్రజలకు ఇబ్బందులు, సమస్యలు వస్తే తాను అండగా ఉంటానని, రామాయణంలో ఆంజ నేయుడు ఏవిధంగానైతే సంజీవిని తీసుకొచ్చి లక్ష్మణుడు ప్రాణాలు కాపాడడం జరిగిందో, తాను కూడా రామగుండం నియోజకవర్గం ప్రజలను నిత్యం కాపాడుకుంటా నని స్పష్టం చేశారు. అనంతరం హనుమాన్ జయంతి సందర్భంగా వివిధ ఆలయాల్లో జరిగిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో కార్యక్రమాల్లో రాజ్ ఠాగూర్ పాల్గొన్నారు. అలాగే నియోజకవర్గంలోని పలు గ్రామాలు, నగర పరిధిలోని వివిధ డివిజన్ లలో హనుమాన్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆయన సతీమణి మనాలి ఠాకూర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ వాయుపుత్రుడిలా ప్రతి



ఒక్కరూ వారి రంగంలో వాయు వేగంతో విజయం వైపు దూసుకెళ్లాలని, జీవితంలో ఎన్ని కష్టాలు ఎదురైనా.. వాటన్నింటినీ హనుమంతుడు లంకను దహనం చేసినట్టుగా బూడిద చేయాలని, ఆ శక్తిని మీకు ఆంజనేయుడు ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. మారుతిలా దృఢనిచ్చయంతో ముందుకు సాగుతూ మీ లక్ష్యాలను సాధించాలని, ఆంజనేయస్వామి అనుగ్రహంతో అందరూ వారి కుటుంబ సభ్యులు ఎల్లప్పుడూ ఆనందంగా జీవించాలని ఆశిస్తున్నట్లు మనాలి రాజ్ ఠాకూర్ తెలిపారు.

# ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు మృతి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**





కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల గ్రామ పరిధిలోని జగ్గయ్యపల్లి గ్రామానికి చెందిన ఉప్పుల దేవేందర్ (33) అనే యువకుడు సోమవారం రాత్రి కాల్వ శ్రీరాంపూర్ నుండి తన స్వగ్రామం జగ్గయ్య పల్లెకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా కాల్వ శ్రీరాంపూర్ గ్రామ శివారులోని పెట్రోల్ పంపు సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి తీవ్ర గాయాలై పడిపోయాడు. రాత్రి సమయం కావడంతో ఎవరు గమనించకపోవడంతో దేవేందర్ అక్కడే మృతి చెందాడు. మంగళవారం ఉదయం గమనించిన వాహనదారులు మృతుని కుటుంబ సభ్యులకు తెలిపారు. మృతునికి భార్యజ్యోతి తో పాటు 8 సంవత్సరాల కుమారుడు అనిషిత్ ఉన్నారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై బి ఓంకార్ యాదవ్ తెలిపారు.

# కాంగ్రెస్ సర్కారు మొద్దు నిద్ర వీడాలి

## - బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి : బోయినిపల్లి వినోద్ కుమార్

**సూర్య - మానకొండూర్**



ఆరుగాలం పండించిన పంటను కొనుగోలు కేంద్రాలలో పోసి రోజులు గడుస్తున్న కొనడం లేదని రైతులంతా ఆందోళనలో ఉన్నారని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్ అన్నారు. కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలతో ఇచ్చిన హామీలలో ఒక్క ఫ్రీ బస్సు పథకం మాత్రమే అమలో ఉందన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను రేవంత్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని విమర్శించారు. ధాన్యం పోసి రోజులు గడుస్తున్న కొనుగోలు చేయకపోతే రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. 10 ఏండ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం రైతులను కంటికి రెప్పలా కాపడుకున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు రెండు లక్షల రుణమాఫీ తో పాటు 500 రూపాయల బోనస్ తక్షణమే అమలు చేయాలని వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. ఈయన వెంట బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు. మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, నాయకులు గడ్డం నాగరాజు, రామంచ గోపాల్ రెడ్డి, ఎడ్ల సుగుణాకర్, నల్ల గోవిందరెడ్డి, దండబోయిన శేఖర్,ఎరుకల శ్రీనివాస్ గౌడ్,ముద్దసాని శ్రీధర్ రెడ్డి,బి. మల్లేశం తదితరులు ఉన్నారు..

# ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయండి

## - అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్

**సూర్య-గోదావరిఖని:**



భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలతో ఉన్న ధాన్యాన్ని త్వరిత గతిన మద్దతు ధరపై కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఇక్కడి పాలకుర్తి మండలంలోని బసంత్ నగర్, అంతర్గాం మండలంలోని గోలివాడ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యం నిర్దేశిత తేమ శాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తడిసిపోకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలవద్ద అవసరమైన టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించే వరకు పూర్తి బాధ్యత ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులదేనని స్పష్టం చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లర్లకు తరలించాలని, రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని చెప్పారు. రైతులు పండించిన నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని మధురపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఆయన వెంట సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులు ఉన్నారు.

# అగ్రహారం శ్రీ ఆంజనేయ స్వామి వారి సేవలో పొన్నం..! ఆది..!!

**సూర్య,వేములవాడ**
రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారం శ్రీ జోడాంజనేయ స్వామివారి ఆలయంలో నిర్వహిస్తున్న హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకొని మంగళవారం తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ లు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# సూర్య వార్తకు స్పందన

## - రాం మందిర్ వీధిలో గల గుంతను పూడ్చిన అధికారులు

## - సూర్య దినపత్రిక కు కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు

**సూర్య,వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలోని రాజన్న ఆలయం నుండి రాం మందిర్ వీధి కి వెళ్లే దారిలో గల పెద్ద గుంత తో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని సూర్య దినపత్రికలో " అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారిన గుంత" అనే శీర్షికతో ప్రచురించిన కథనానికి సంబంధిత అధికారులు స్పందించి మంగళవారం యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి గుంతను పూడ్చారు. ఈ నేపథ్యంలో పట్టణ ప్రజలు సూర్య దినపత్రిక యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

సూర్య ఎఫెక్ట్



# నఖీలీ ధ్రువ పత్రాలు సృష్టించడం..

# ప్రజలను భయ భ్రాంతులను గురి చేసిన ఐదుగురి పై కేసు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**
కరీంనగర్ ఆదర్శనగర్ కు చెందిన మొహమ్మద్ లతీఫ్ (38) 2017 వ సంవత్సరం జులై నెలలో కరీంనగర్ రేకుర్తిలోని సర్వే నెంబర్ 194 లో గల 61వ ప్లాట్, 248 చదరపు గజాల ఇంటి స్థలాన్ని, సిద్దిపేట జిల్లా ప్రశాంత్ నగర్ కు చెందిన సయ్యద్ జైనాబీ భర్త నిజామొద్దీన్ నుండి కొనుగోలు చేసారు. ఇట్టి స్థలంలో నివసించుటకు సంబంధిత గ్రామ పంచాయితిలో ఇంటి నిర్మాణానికి అనుమతి పొంది, ఇంటిని సైతం నిర్మించుకుని (ఇంటి నెంబర్ 10-19/1/6/A /1) నివసిస్తున్నారు. ఇదిలా ఉండగా 2023 మే నెల 13 వ తేదీన అకస్మాత్తుగా ఐదుగురు వ్యక్తులు బారాజు రత్నాకర్ రెడ్డి, చందా శంకర్ రావు,బకిట్ సాయి, పిట్టల మధు, షాహిద్ ఖాన్ అనే వ్యక్తులతో పాటు మరి కొంత మంది దౌర్జన్యంగా ఇంట్లో చొరబడి మమ్మల్ని బలవంతంగా ఇంట్లో నుండి బయటకు నెట్టి వేసి



నా ఇంటిని (జేసీబీ నెం. TS21E 5399) జేసీబీ తో కూల్చివేశారు. నాతో పాటు మా కాలనీకి చెందిన మరికొంతమంది పేదవారి ఇండ్లు కూడా కూల్చేసి, మీకు ఈ భూమిపై ఎలాంటి హక్కు లేదని తెలుపుతూ వారి వద్ద అప్పటికే సృష్టించుకుని ఉన్న నఖీలీ ధృవపత్రాలతోపాటు సయీద్ ఖాన్ వారసులతో డెవలప్మెంట్ కింద అగ్రిమెంట్ కూడా అయిందని, దానికి సంబందించిన ఒక నకిలీ జిరాక్స్ అగ్రిమెంట్ డాక్యుమెంట్ కాపీ మాకు చూపించి ఇళ్ళు ఖాళీ చేయాలనీ లేని యెడల చంపేస్తామని బెదిరింపులకు గురి చేసారని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన కొత్తపల్లి పోలీసులు, విచారణ అనంతరం బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు వాస్తవమేనని తేలినందున పైన తెలిపిన ఐదుగురి వ్యక్తులను మంగళవారం నాడు అరెస్ట్ చేసి వారిపై, ఐపీసీ 452, 448, 427, 506, 467, 468, 120-B, r/w 34 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి కోర్టులో ప్రవేశ పెట్టగా మేజిస్ట్రేట్ నిందితుల ఐదుగురికి 14 రోజుల రిమాండ్ విధించగా, వారిని కొత్తపల్లి పోలీసులు కరీంనగర్ జైలుకు తరలించారు.

# టిఆర్ఎస్ అవినీతి పాలనకు నిదర్శనం ఈ ఓడేడు బ్రిడ్జి

## - గాలికే విరిగిపడ్డ గ్యాడర్లు - కాంగ్రెస్ నాయకుల ఆందోళన

**సూర్య ముత్తారం**

రెండు జిల్లాలను కలుపుతూ నిర్మాణం అవుతున్న ఓడేడ్ బ్రిడ్జి పెద్దగాలికి గ్యాడర్లు విరిగిపడటంతో టిఆర్ఎస్ అవినీతి బయటపడిందని ఆందోళన వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు. పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఓడేడు గ్రామ మాజీ సర్పంచ్ సిరికొండ బక్కారావు ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గరిమిళ్ళపల్లి గ్రామాలను కలుపుతూ 2016 ఆగస్టు నెలలో 49 కోట్లతో మంజూరు చేసి మళ్లీ రెండో దఫాగా 11 కోట్లు కూడా మంజూరు చేసి ఎంత గొప్పగా ఆర్భాటంగా పనులు ప్రారంభించిన అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం ఆ రోజు శాసనసభ్యులుగా ఉన్న ప్రస్తుత జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ ఈ బ్రిడ్జిని 24 నెలల్లో పనులు పూర్తి చేసి ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాల ప్రజల ఆకాంక్ష నెరవేరుస్తానని ఎంతో గొప్పలు చెప్పినాడు. కాంట్రాక్టర్లను ఇబ్బంది పెట్టి స్థానిక



నాయకత్వం ప్రస్తుత జెడ్పి చైర్మన్ అప్పటి ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అప్పటి టిఆర్ఎస్ నాయకులు కమిషన్లు తీసుకొని సదర్ కాంట్రాక్టర్ ఎలా పనిచేస్తున్నాడని చూడకుండా నాణ్యత విషయంలో ఎలాంటి పర్యవేక్షణ చేయకుండా నిమ్మకు నీరెత్తినట్టు చూసి చూడనట్టు వదిలేయడం వల్లనే ఈ రోజు ఈ బ్రిడ్జికి ఈ పరిస్థితి దాపురించిందని అలాగే ఈ పెద్దపల్లి జిల్లాలో గోపాల్పూర్, ఓడేడు, అడవి శ్రీరాంపూర్, ఖమ్మంపల్లి గ్రామాల్లో చేపట్టిన చెక్ డ్యాముల నిర్మాణంలో నాణ్యత లోపించడం వల్ల వరదకు కొట్టుకుపోవడం జరిగింది. ప్రతి పనిలో టిఆర్ఎస్ నాయకత్వం కమిషన్ల కోసం ఆశించి పనులు నాణ్యత లేకున్నా కళ్ళు మూసుకొని కాంట్రాక్టర్లకు నిధులు మంజూరు చేసి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం జరిగింది. ఈ మధ్యనే బిఆర్ఎస్ వాళ్లు మళ్లీ ప్రజలకు వద్దకు వచ్చి ఓట్లు అడుగుతున్నారు. ఇంత అవినీతి పాలనకు పాల్పడ్డ ఈ టీఆర్ఎస్ నాయకత్వానికి ప్రజల వద్ద ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని దీనికి పూర్తి బాధ్యత వహిస్తూ ప్రస్తుత జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ తన పదవికి రాజీనామా చేయాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేయడం జరిగింది. దీనిపై పూర్తి విచారణ చేపట్టి సదర్ కాంట్రాక్టర్ పై కమిషన్ తీసుకున్న నాయకులపై కూడా చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సిందిగా ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు గారిని కాంగ్రెస్ నాయకులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ యాదగిరిరావు, ముత్తారం మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, ముత్తారం మాజీ సర్పంచ్ రఫీ రజిత, దాసరి చంద్రమౌళి, ఓడేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

# హనుమాన్ భక్తులకు బట్టర్ మిల్క్ చల్లని మినరల్ వాటర్ పంపిణీ

**సూర్య వేములవాడ టౌన్**



మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో అగ్రహారం జోడు అంజనేయుల స్వామి ఆలయం వద్ద భక్తులకు ఐదువేల బటర్ మిల్క్ ప్యాకెట్లు, మరియు 200 మినరల్ కూల్ వాటర్ తెప్పించి భక్తులకు పంపిణీ చేయడం జరిగిందని ట్రస్ట్ నిర్వాహకులు మహేష్ తెలియజేశారు. అగ్రహారం ఆలయ ఈవో మారుతి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి అగ్రహారం జోడు ఆంజనేయస్వామి సన్నిధిలో మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో హనుమాన్ భక్తులకు బట్టర్ మిల్క్ మినరల్ వాటర్ అందించడం అభినందనీయమని అన్నారు. ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ మాట్లాడుతూ దాతల సహకారంతో కరోనా సమయం నుండి అన్నార్తులకు ప్రతీరోజు అన్నదానం, ఆపత్తులో ఉన్నవారికి సహకారాన్ని అందించడమే కాకుండా గత మూడు సంవత్సరాల నుండి మహాశివరాత్రి, శ్రీరామనవమి మరియూ హనుమాన్ జయంతికి వేములవాడకు, అగ్రహారానికి వచ్చే భక్తులకు పండ్లు, మినరల్ వాటర్ మరియూ బటర్ మిల్క్ అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, గొంగళ్ళ రవికుమార్, డాక్టర్. బెజ్జంకి రవీందర్, డాక్టర్. కళా అశోక్, గొండ ప్రసాద్, పసూల శ్రీనివాస్, పొలాస రాజేందర్, చొక్కాల వనజ, దిలీప్ (సీనియర్ జర్నలిస్టులు ) తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



గురుకులం ఎంట్రన్స్ ఫలితాలలో కమాన్ పూర్ మండలం రాజాపూర్ మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులు ప్రతిభను చాటారు. 9 మంది విద్యార్థులు పరీక్ష వ్రాయగా 9 మంది విద్యార్థులు 100 శాతం ప్రవేశం పొందడం జరిగింది. ఈ అత్యుత్తమ ఫలితాలు సాధించుటకు కృషి చేసిన ఉపాధ్యాయులు చొప్పరి తిరుపతి , మేరుగు రాజమౌళి మరియు కోరండ్ల సృజన లను విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు ముకుంద శ్రావణ్ కుమార్ , బాలు, రమేష్, కుమార్ , స్రవంతి, మమత, లావణ్య, శ్రీవాణి, అనూష, శ్యామల, రజిత, తదితరులు పాల్గొన్నారు.

## టిబిజికెఎస్ యూనియన్ కు గౌతం శంకరయ్య రాజీనామా

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ టిబిజికెఎస్ యూనియన్, బిఆర్ఎస్ పార్టీ కి ఆర్జీ-3 ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య మంగళవారం రాజీనామా చేశారు. టిబిజికెఎస్ యూనియన్ అగ్ర నాయకత్వం లో ఉన్న పక్షపాత ధోరణి నచ్చక యూనియన్ కి, బిఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ లో చేరిన వెంకట్రావు బాటలో నడుస్తామన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే, స్పోర్ట్స్ డే వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవ చర్ల గ్రామంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే, స్పోర్ట్స్ డే వేడుకలు మరియు రిజల్ట్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా యూకేజీ మరియు 5వ తరగతి విద్యార్థులకు స్నాతకోత్సవం చేశారు. జనవరిలో రిపబ్లిక్ డే సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. అదే విధంగా వార్షిక పరీక్షలు ఫలితాలలో తరగతి వారీగా మొదటి, రెండవ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు బర్ల శ్రీనివాస్, డైరెక్టర్స్ శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపు.

**సూర్య ఓదెల**

ఓదెల మండలంలోని కనగర్తి గ్రామ దాసరి పద్మా హనుమయ్య జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మంచినీటి సదుపాయం, మరుగుదొడ్ల మరమ్మతుల కోసం ప్రభుత్వం 7.8 లక్షల రూపాయల కేటాయించడం జరిగింది. ఈ నిధులను కొత్తగా ఏర్పాటు చేసిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా కేటాయింపు, పనుల పర్యవేక్షణ జరుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై రమేష్ తెలిపారు. గ్రామపంచాయతీ కార్యదర్శి ముత్యాల సందీప్, ఏఎపిసి చైర్మన్ కొత్తూరు శిరీష కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి, పాఠశాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చల్మెడ జన్మదిన వేడుకలు

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహారావు జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టపాసులు పేల్చి, కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అలాగే మండల యువజన అధ్యక్షుడు ముష్ణం జీవన్ గౌడ్ వృద్ధులకు,అనాథలకు మీల్స్ ప్యాకెట్లను అందజేశారు. బీఆర్ఎస్ తోనే పేద ప్రజల సంక్షేమం జరుగుతుందని,రాబోయే ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, ఎంపిపి చంద్రయ్య గౌడ్, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి,పాక్స్ చైర్మన్లు బండ నరసయ్య, రామ్మోహన్రావు, సినీయర్ నాయకులు రాఘవరెడ్డి, మాజీ సర్పంచ్ లు ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలకు ఎంపికైన ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు

**సూర్య చందుర్తి**



ఫిబ్రవరి మాసములో నిర్వహించిన గురుకుల ప్రవేశ పరీక్షలో చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నుండి ఐదుగురు విద్యార్థులు అలాగే స్థానిక నవత ఇంగ్లీష్ మీడియం పాఠశాల నుండి పదిమంది విద్యార్థులు మండలంలోని జోగాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో చదువుతున్న 11 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించి గురుకుల పాఠశాలలకు ఎంపికయ్యారు గురుకుల పాఠశాలలకు ఎంపికైన విద్యార్థులను ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నవత ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ పత్తిపాక నాగరాజు ఘనంగా సన్మానించి అభినందించారు జోగాపూర్ ప్రభుత్వ పాఠశాల నుండి ఎంపికైన విద్యార్థులను చందుర్తి జడ్పిటిసి నాగం కుమారు సన్మానించి విద్యార్థులను అభినందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోటీ పరీక్షలలో విద్యార్థులు విజయం సాధించడం ఎంతో గర్వకారణం అని మునుముందు జరిగే పోటీ పరీక్షలలో ఇలాగే విజయం సాధించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వికృతి లక్ష్మీనారాయణ ఎడ్ల కిషన్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సనుగుల అంగన్వాడి కేంద్రంలో వార్షికోత్సవ వేడుకలు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం సనుగుల గ్రామంలో అంగన్వాడి 1,2,3, కేంద్రాల్లో మంగళవారం వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఆట పాటల ద్వారా నృత్యాలు చేశారు. ప్రతి సంవత్సరం అంగన్వాడి కేంద్రంలో విద్యా సంవత్సరం ముగింపు సందర్భంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నారు. మూడు అంగన్వాడి కేంద్రాల ఉపాధ్యాయులు ఒకే చోట వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సౌజన్య ఉపాధ్యాయులు సునీత,హరిష్మ అంగన్వాడి ఉపాధ్యాయులు, ఆయేషా నస్రిన్ , పరిమళ, లక్ష్మి చిన్నారులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పాదయాత్రలో హనుమాన్ భక్తులు

**సూర్య చందుర్తి**



హనుమాన్ జయంతి సందర్భంగా చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక హనుమాన్ దేవాలయం నుండి పల్లకి సేవ నిర్వహించి అనంతరం మండల దీక్ష చేసిన హనుమాన్ దీక్షపరులు మంగళవారం రోజున ఇరుముడిని నెత్తిన ధరించి హనుమాన్ భక్తులు కొండగట్టుకు పాదయాత్ర ద్వారా బయలుదేరారు 41 దినములు కటోర దీక్ష చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి హనుమాన్ జయంతి సందర్భంగా పాదయాత్ర ద్వారా స్వామివారి సన్నిధానం చేరుకొని మాలవిరమణ చేసి స్వామివారి మొక్కలు తీర్చుకొని దీక్ష విరమింప చేస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో లక్కర్స్ శశి కుమార్ మెంగాని వికాస్ లింగాల శ్రీనివాస్ లింగాల సాయి చరణ్ లోలపు శేఖర్ లక్కర్స్ రాజేశం సుస్వంత్ మధుతోపాటు 15 మంది హనుమాన్ దీక్షపరులు పాదయాత్రగా బయలుదేరారు

## రోడ్డు ప్రమాదంలో స్కూల్ అసిస్టెంట్ మృతి

### -కారు కొన్న సంతోషము తీరకముందే...

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం చందనాపూర్ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ కాజీపేట శ్రీనివాస్(52) సోమవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మంచిర్యాలలో నివాసం ఉంటున్న ఇతను తన కుమారుడిని బస్టాండ్ లో బస్సు ఎక్కించి తిరిగి వస్తుండగా బ్రిడ్జి మీద ఈయన ద్విచక్ర వాహనాన్ని వేగంగా వచ్చిన కారు ఢీ కొట్టింది.దీంతో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కరీంనగర్ తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. ఈయన భార్య కూడా ప్రభుత్వ టీచర్ గా పని చేస్తుంది. ఈయనకు ఇద్దరు కుమారులు. ఇటీవల కొత్త కారు కొనుగోలు చేశారు. సోమవారం పాఠశాలలో తోటి ఉపాధ్యాయులకు సీట్లు కూడా పంపిణీ చేశారు. కారు కొన్న సంతోషం తీరకముందే ఆయన కానరాని లోకాలకు వెళ్ళాడు. తోటి ఉపాధ్యాయులు సంతాపం వెలిబుచ్చారు.

# వందేళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ కు అభ్యర్థులు దొరకని పరిస్థితి

**- ఎంపీగా అవకాశం అడగడానికి వంశీ కున్న అర్హత ఏంటి?**

**- అందరికీ అందుబాటులో ఉండే అనుభవం ఉన్న నాయకుడు కొప్పుల ఈశ్వర్ - మంథని ఎన్నికల ఇంచార్జ్ వోరుగంటి రమణారావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

వందేళ్ల చరిత్ర అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ పార్టీకి మూడు నియోజక వర్గాలలో అభ్యర్థులు దొరకని పరిస్థితి ఉందని మంథని బీఆరెస్ ఎన్నికల ఇంచార్జ్ వోరుగంటి రమణారావు విమర్శించారు. మంగళవారం సెంటినరీ కాలనీ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకి ఏం అర్హత ఉందని ఆయన ప్రశ్నించారు. కొప్పుల ఈశ్వర్ ప్రజల మధ్య ఉండే అనుభవం గల ప్రజా నాయకుడు అని ఆయన కొనియాడారు. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను ప్రజలు నమ్మక పోవడంతో కొత్త తరహాలో దేవుళ్ళ మీద ఒట్టేసి మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను చెప్పిన వంద రోజుల్లో అమలు చేయలేక దేవుళ్ళపై ప్రమాణాలె ఒదుకని ఆయన ప్రశ్నించారు. ఆచరణ సాధ్యం కాని హామీలను ప్రకటించి, తీరా వాటిని అమలు పరచ లేక తప్పించుకునేందుకు మార్గాలను



అన్వేషిస్తున్నారనీ దుయ్యబట్టారు. అందులో భాగంగానే హామీలను అమలు చేస్తామని దేవుళ్ళ పై ప్రమాణాలు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాలం గడుపు తున్నారన్నారు. ఆచరణ సాధ్యం కాని హామీలను, వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ విధంగా అమలు చేస్తారో శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. హామీలను అమలు కు ప్రభుత్వం వద్ద ఉన్న లెక్కలను, బడ్జెట్ వివరాలను సవివరంగా వివరిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన శ్వేత పత్రాన్ని ప్రజాక్షేత్రంలో ఆమోదం పొందితే మేము జేజేలు కొడుతూ మిమ్ములను స్వాగతిస్తున్నారు. వంద సంవత్సరాల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ నేటికీ మూడు స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించలే దన్నారు. చందాలు ఎక్కువ ఇచ్చే వారి కొరకు అన్వేషిస్తున్నారనీ, అందులో భాగంగానే పెద్దపల్లి ఎంపీ టికెట్ గడ్డం వంశీ కృష్ణ కీ కేటాయించా రన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ హెడ్ క్వాటర్స్ లోనే గుర్తింపు లేని గడ్డం వంశీకృష్ణ పార్లమెంటు ఎన్నికల్లో డబ్బు బలంతో గెలిచేందుకు యత్నం చేస్తున్నారన్నారు. పెద్దపల్లి పార్లమెంటరీ వ్యాప్తంగా అన్నా అని పలకరించే కొప్పుల ఈశ్వర్ నీ ప్రజలందరూ అక్కున చేర్చుకొని కేసీఆర్ పాలనకు బలోపేతం చేస్తారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంకేశి రవీందర్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు మ్యాధరవెన కుమార్ యాదవ్, మాజీ ఏఎంసీ చైర్మన్ పూదరి సత్యనారాయణ, సెంటనరీ కాలనీ టౌన్ ప్రెసిడెంట్ కాపురబోయిన భాస్కర్, మాజీ ఉపసర్పంచ్ దామెర శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కాంగ్రెస్ లకు ప్రజలు ఓట్ల రూపంలో బుద్ధి చెప్పాలి

**- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**



బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు ఓట్ల రూపంలో బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నా రు. జగిత్యాల లోని మోతె రోడ్డులో గల బిఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో మంగళవారం విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జీవన్ రెడ్డి నవంబర్ 27 న ఆలయంలో బాండ్ పేపర్ రాసి ఇచ్చారని, ఆరు గ్యారంటీలో మోసం ఉందన్నారు. ప్రజల,ప్రయాణికులకు అనుగుణంగా బస్ లు పెంచక పోగా భద్రాచలానికి బస్ బంద్ అయిందన్నారు. ఫ్రీ బస్ ఒక మోసం అని, రైతు భరోసా ఎకరా 15 వెలు ఇస్తామని, కౌలు రైతులకు 12 వెలు ఇస్తామని చెప్పారు కాని అమలు కాలేదన్నారు. రైతు భరోసా కూడా ఒక మోసం, ప్రతి పంటకు క్వింటాల్ కి 500 మోసం అన్నారు. బాండ్ పేపర్ రాసి ఇచ్చి హనుమంతుని పాదాల సాక్షి గా అని జీవన్ రెడ్డి చెప్పారు. ప్రతి పక్షం లో ఉండి ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్న, 6 గ్యారంటీ లు ఎప్పుడు పూర్తి చేస్తారు, హనుమాన్ దీక్ష పరుల ర్యాలి లో కూడా పాల్గొన్నారు. జీవన్ రెడ్డి హనుమంతుని సాక్షి గా బాండ్ పేపర్ రాసిచ్చారు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ లైబ్రరీ చైర్మెన్ డా చంద్ర శేకర్ గౌడ్,పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మైనార్టీ పార్టీ అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, జెడ్పిటీసీ మహేష్,మాజీ కౌన్సిలర్ బాలే శంకర్,కౌన్సిలర్ కృదాసు నవీన్,సోషల్ మీడియా అధ్యక్షులు అలిశెట్టి వేణు, ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీరామ్ బిక్షపతి,మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.ః

# కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా శ్రీ చైతన్య పాఠశాల



**-కరెస్పాండెంట్ బిదారి సతీష్**

**సూర్య వెల్లటూర్**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో సోమవారం రోజున కిన్నెర గార్డెన్ ప్రోగ్రామ్ పాఠశాల కరస్పాండెంట్ బిదారి సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ యూకేజీ విద్యార్థుల ఉన్నత పాఠశాల విద్యార్థుల కంటే వారిపై ఎక్కువ భారం ఉంటుందని, వారు యూకేజీ తరగతిలోనే తెలుగు హిందీ గణితం వారి చిన్ని చేతులతో మెదడుతో నేర్చుకోవడం చాలా వారిపై ఎక్కడ ఉంది బరువుంటుంది కానీ మా శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులపై భారం పడకూడదు అని ఎల్కేజీ తరగతనుంచి తెలుగు ప్రారంభించి వారిపై యూకేజి తరగతికి వచ్చేవరకు విద్యార్థులపై తెలుగు భారం తగ్గించడం అది ఒక శ్రీ చైతన్య పాఠశాల మాత్రమే జరుగుతుంది, మీరు ఏ పాఠశాలలో చూసిన ఎల్కేజీలో తెలుగు బోధించరు , అది ఒక మన పాఠశాలకు మాత్రమే సాధ్యం ,మన మాతృభాష పిల్లలకు తల్లిదండ్రుల నుంచి సులభంగా నేర్పిస్తారు కాబట్టి యూకేజీ కి వచ్చేవరకు పిల్లల మెదడుపై బరువు తగ్గుతుందని బోధించడం జరుగుతుందని తెలిపారు. శ్రీ చైతన్య పాఠశాలలో కార్పొరేట్ పాఠశాలల కంటే దీటుగా అతి తక్కువ ఫీజులతో బడ్జెట్ పాఠశాలలో చక్కని విద్య బోధించడం జరుగుతుందని తెలిపారు. తదనంతరం ప్రీ ప్రైమరీ పాఠశాల నుంచి ప్రాథమిక పాఠశాలకు ఒకటవ తరగతికి వెళు తున్న సందర్భంగా విద్యార్థులను గ్రాడ్యుయేషన్ డ్రెస్ తో పాటు సర్టిఫికెట్ తో పాఠశాల ఉపాధ్యాయులు , తల్లిదండ్రుల ఆధ్వర్యంలో ఎల్కేజీ ,యూకేజీ విద్యార్థులను కిన్నర్ గార్డెన్ సర్టిఫికెట్ తోసత్కరించడం జరిగింది. పాఠశాల ప్రిన్సిపల్ ఎండి . శహిదొద్దిన్, వైస్ ప్రిన్సిపల్ ఏ .జ్యోతి, ఉపాధ్యాయులు రాజేష్, శ్రావణి, అంజలి,సుప్రియ, కళ్యాణి, కార్తిక, సమత, లావణ్య, నవ్య, శిరీష, మంజు భార్గవి విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వైభవంగా చిన్న హనుమాన్ జయంతి వేడుకలు

**- దేవాదాయ, సమాచార పౌర సంబంధాల శాఖ కమీషనర్ హనుమంత రావు**

**సూర్య జగిత్యాల**



కొండగట్టు చిన్న హనుమాన్ జయంతి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయని, జిల్లా యంత్రా ంగం అన్ని రకాల పనులు చేపట్ట డం జరిగిందని దేవాదాయ, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం రోజున కొండగట్టు ఆంజనేయస్వామి జయంతి వేడుకల సందర్భంగా దర్శనానికి రావడం జరిగిందని ఆయన తెలిపారు. భక్తులకు అన్ని విధాల సౌకర్యాలు జిల్లా కలెక్టర్ నేతృత్వంలో జిల్లా అధికారులు కల్పించడం జరిగిందని తెలిపారు. చలువ పందిళ్ళు, త్రాగు నీరు, షవర్లు, టాయ్ లెట్స్, పార్కింగ్ స్థలాలు వంటి వాటిని సమకోరారణయి తెలిపారు. ఈ కార్యక్రమాలను పర్యవేక్షించడానికి వేములవాడ డిప్యూటీ కమీషనర్ కృష్ణ ప్రసాద్ ను నియమించామని, ఆయన గత మూడు రోజుల నుండి మకాం వేసి అన్నీ పనులను పర్యవేక్షిస్తున్నారు తెలిపారు. కాలినడకన వచ్చే భక్తులకు చలి వెంద్రాలు ఏర్పాటుచేశారు తెలిపారు. వచ్చే జూన్ మొదటి వారంలో పెద్ద హనుమాన్ జయంతి నీ నిర్వహించడానికి సమాయత్తం అవుతుందని తెలిపారు. తొలుత కమీషనర్ కు ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధుసూదన్, ఆలయ ఈఓ చంద్ర శేఖర్, డిప్యూటీ కమీషనర్ కృష్ణ ప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, దేవాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు అందరి బాధ్యత.

**-స్వీప్ జిల్లా అసిస్టెంట్ ఎన్నికల అధికారి మదన్ మోహన్**

**సూర్య జగిత్యాల**



ఓటు హక్కు అందరి బాధ్యతగా గుర్తించాలని స్వీప్ జిల్లా అసిస్టెంట్ ఎన్నికల అధికారి మదన్ మోహన్ అన్నారు . మంగళవారం జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం సమావేశ హాలు లో జగిత్యాల నియోజకవర్గ సీనియర్ సిటిజెన్లకు,దివ్యంగులకు లోక సభ ఎన్నికల సందర్భంగా ఓటింగ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటీజేన్లకు గుర్తింపు కార్డులు జిల్లా సంక్షేమ అధికారి వాణిశ్రీ,జిల్లా అసిస్టెంట్ స్వీప్ అధికారి మదన్ మోహన్ లు అందజేశారు.అనంతరం స్వీప్ అసిస్టెంట్ జిల్లా అధికారి మదన్ మోహన్ మాట్లాడుతూ సమాజంలో ఓటు ప్రాధాన్యత తెలుపాల్సిన బాధ్యత సీనియర్ సిటిజెన్లపై ఉందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో 85 ఏళ్లు నిండిన వయోధికులకు ,40 శాతం అంగవైకల్యం ఉన్న వారికి ఇంటి నుంచే ఓటు వేసే సౌకర్యం ఎన్నికల కమిషన్ కల్పించిందని,వారు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు.జిల్లా ఎన్నికల నోడల్ అధికారి చిత్రు మాట్లాడుతూ ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి చేయాలన్నారు. సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ సీనియర్ సిటీజేన్స్ కు కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా ఆదేశాల మేరకు జిల్లా,డివిజన్,మండల ,గ్రామ కేంద్రాల్లో ఓటింగ్ పై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. తమ అసోసియేషన్ ప్రతినిధులు ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా 85ఏళ్ల వృద్ధులు 100 శాతం ఇంటి నుంచే ఓటు వేయుటకు అవగాహన కల్పిస్తూ ఫారమ్ లు నింపించి రిటర్నింగ్ అధికారులకు అందజేస్తున్నామన్నారు.ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచడానికి కృషి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి బి .వాణిశ్రీ,సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,మహిళా కార్యదర్శి గంగం జలజ,దివ్యంగుల జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు చంద్రశేఖర్, ఫీల్డ్ అధికారి కొండయ్య,సూపరెండేంట్ చంద్రమోహన్,వివిద మండలాల,గ్రామాల సీనియర్ సిటీజేన్స్,దివ్యంగుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# స్వామివారి కృపా కటాక్షాలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

**- ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే: ఆది శ్రీనివాస్**

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ రూరల్ మండలంలోని ఎదురుగట్ల గ్రామంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ కు ఆలయ



అర్చకులు భాజా భజంత్రీలు, మంగళ వాయిద్యాలు, పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఆది స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముందుగా శ్రీ వేంకటేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవ, హనుమాన్ జయంతి వేడుకల శుభాకాంక్షలు తెలియజేసి, స్వామివారి ఆలయం మన ప్రాంతంలోనే అతి పురాతన మైన ఆలయంగా వెలుగొందుతుం దని,మన హైందవ మతం అనుసరించి మన తాత ముత్తాతల నుండి గ్రామాల్లో దేవాలయాలు నిర్మిస్తూ స్వామివారిని దర్శించుకుంటూ కళ్యాణ మహోత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నా



మన్నారు. స్వామి వారి కృపా కటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారో గ్యాలతో అష్టైశ్వరా ్యలతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను ఆలయ కమిటీ సభ్యులు స్వామివారి చిత్రపటాన్ని బహూకరించి, శాలువాతో ఘనంగా సన్మానించారు.

# భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి

**సూర్య, హుజురాబాద్**



శ్రీ ఆంజనేయ స్వామి జయంతి ని పురస్కరించుకొని మంగళవారం హుజు రాబాద్ పట్టణంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో భక్తులు భక్తిశ్రద్ధలతో జయంతి వేడుకలు జరుపుకున్నారు. జయంతి సందర్భంగా దేవాలయాన్ని చక్కగా అలంకరించారు. భక్తులు భారీ సంఖ్యలో వచ్చి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆంజనేయ స్వామి మాల ధారణ స్వాములతో పాటు భక్తులకు అన్నదానం నిర్వహించారు.

# ఘనంగా శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు

**సూర్య మంథని**

ఊరురా వాడవాడల్లో శ్రీ హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అన్ని దేవాలయాల్లోనూ శ్రీ ఆంజనేయస్వామిని అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంథని పట్టణంలోని అన్ని వీధుల్లోనూ గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాల్లో భక్తులు అంజన్నను దర్శించుకున్నారు. అనాధిగా పురాతనమైన తమ్మి చెరువు కట్ట, పెంజేరుకట్ట, రావుల చెరువు కట్ట, వాగు గడ్డ, సుభాష్ నగర్, బోయినపేటలో గల అతి పురాతనమైన శ్రీ బలవీర హనుమాన్ దేవాలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు. అనంతరం బుధవారం అన్ని దేవాలయాలలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. చైత్ర పూర్ణిమను హనుమాన్ విజయోత్సవం అంటారు. పరాశర సంహితను అనుసరించి హనుమంతుడు అవతరించింది వైశాఖ బహుళ దశమి నాడు అని పరాశర మహర్షి చెప్పారు. శ్రీ రాముడు సీతామాతతో కలిసి అయోధ్యను చేరుకున్నాక, లంకలో రావణునిపై విజయానికి కారణం హనుమయేనని రాముడు ప్రకటించి, చైత్ర పూర్ణిమను హనుమాన్ విజయోత్సవంగా నిర్ణయించారు. అదేగాక ఇంకో కథనం కూడా ఉంది. చైత్రపూర్ణిమ నాడు ఆంజనేయస్వామి అసురసంహారం చేయడం మూలంగా దీన్ని ఘనంగా, హనుమాన్ విజయోత్సవంగా జరుపుతారు. ఈ చైత్ర పూర్ణిమ నుంచి వైశాఖ బహుళ దశమి వరకు 40 రోజుల పాటు హనుమాన్ మండల దీక్షను భక్తులు చేపడతారు. కఠిన బ్రహ్మచర్యం మొదలైన నియమాలు పెట్టుకుని, నిత్యం ఆంజనేయ స్వామిని ప్రార్థిస్తారు. అంత కఠిన నియమాలు పాటించకున్నా, మనం కూడా నిష్ఠగా ఈ మండలం రోజులు నిష్ఠగా ఒక్కసారి లేదా 5 సార్లు చాలీసా పారాయణ చేసుకోవాలి. కలియుగంలో ప్రతి మానవునికి ఇది



అత్యవసరం. ఎందుకంటే హిందూ సమాజంలో జాడ్యం, బద్ధకం, నిర్లిప్తత, తమస్సు మొదలైన గుణాలు పెరిగిపోతున్నాయి. అవన్నీ వదలాలంటే, తప్పకుండా ఆంజనేయ స్వామి వారిని వేడుకోవాలి. అప్పుడే హిందువుల్లో చైతన్యం ఉట్టిపడుతుంది, జడత్వం నశిస్తుంది. కనుక సనాతన ధర్మ పునర్ వైభవం, భారతదేశ సంరక్షణ, ప్రపంచ శాంతి అనేవి సంకల్పాలుగా చేసుకుని, మనం కూడా ఈ 40 రోజుల పాటు ఇంట్లోనే హనుమాన్ చాలీసా పారాయణ చేసుకోవడం ఎంతో శ్రేయస్కారం. మన కోసం చేసిన పూజ కంటే, పదిమంది మేలు కోరి చేసేది మరింత ఫలితం ఇవ్వడమే కాదు మనకు శీఘ్ర ఫలాన్ని, రక్షణను, కామ్యసిద్ధిని, కార్యసిద్ధిని లభింప చేస్తుంది.

## మృతురాలి కుటుంబాన్ని ఆదుకోవాలి

**- పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్**

**సూర్య మంథని**



ఉపాధి హామీ పనికి వెళ్లి వడదెబ్బ తగిలి మృతి చెందిన అక్కపాక లక్ష్మి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. మంథని మండలం విలోచవరం గ్రామానికి చెందిన అక్కపాక లక్ష్మి మంగళవారం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులకు వెళ్ళి వడదెబ్బ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న జిల్లా పరిషత్ చైర్మన్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఉపాధి కోసం వెళ్లి వడదెబ్బతో మృతి చెందిన లక్ష్మీ కుటుంబానికి ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆయన కోరారు

## గ్రామాల్లో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలి...

**- డిఎల్పీవో వేణుగోపాల్**



**సూర్య-పెద్దపల్లి రూరల్**

వేసవి దృష్ట్యా గ్రామాల్లో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని డిఎల్పీవో వేణుగోపాల్ అన్నారు. పెద్దపల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో గ్రామాలలో ఉపాది హామీ పనులపై, త్రాగునీటి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి నీరు అందేలా చూడాలని అన్నారు. చేతి బోరు పంపు లు సమస్యలు ఉంటే మరమ్మతులు చేయాలన్నారు. అలాగే ఉపాధి హామీలో జాబు కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికీ పని కల్పించాలని తెలిపారు. వేసవి దృష్ట్యా ఉపాధి పనుల వద్ద మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీ ఓ సుదర్శన్, ఏపీవో రమేష్ బాబు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మధు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

మరమ్మతులకు ముందుకు రాని కాంట్రాక్టర్లు...

జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో బోరుబావులు పైపులైను మరమ్మత్తుల కోసం అధికారులు ఒత్తిడి చేసిన అగ్రిమెంటు లేనిది కాంట్రాక్టర్లు ఎంపీటీసీలు ముందుకు రావడం లేదు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో సంబంధిత ఏఈలు ప్రొసీడింగ్ ఇవ్వడం లేదు. కేవలం జీవో మీద పనులు ఎలా చేస్తామని ఏ ఈ ల ను ఒత్తిడి చేస్తున్నారు. పై అధికారులు, డిఈ లు, ఒత్తిడి చేసిన ముందుకు రావడం లేదని సమాచారం.

## మాజీ ఎంపీటీసీ ని పరామర్శించిన జడ్పీ చైర్మన్

**సూర్య, సెంటినరీ కాలనీ 02 :**



రామగిరి మండలం పెద్దంపేట మాజీ ఎంపీటీసీ బాకం రాజేశం సతీమణి లక్ష్మి మరణించగా వారి పార్థీవ దేహాన్ని కి పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఆలయాల్లో ప్రభుత్వ విప్ అడ్లూరి ప్రత్యేక పూజలు

**సూర్య వెల్గటూర్**



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం లోని పలు దేవాలయాల్లో మంగళవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పూజలు నిర్వహించారు. హనుమాన్ జయంతి ని పురస్కరించుకొని కుమ్మరిపల్లి గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయాన్ని, గోడిశెలపేట గ్రామంలో నిర్వహిస్తున్న చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలో భాగంగా దేవి భూదేవి సహిత చెన్నకేశవ స్వామి దేవాలయాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు తో కలిసి దర్శించుకొని విప్ అడ్లూరి ప్రత్యేక పూజాలు నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ ముస్కు కవిత దేవేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలందర్ రెడ్డి,మద్దుల గోపాల్ రెడ్డి,జితేందర్ రెడ్డి,కొంగల జగదీశ్వర్ రెడ్డి,పూదరి రమేష్, మెరుగు మురళి గౌడ్, గంద్ర శ్రీకాంత్ రావు,రాందేని కోటయ్య, జిరెడ్డి మహేందర్ రెడ్డి,గుండాటి సందీప్ రెడ్డి,గెల్లు శేఖర్, నూనె శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కొప్పుల విద్యాసాగర్,రావు సుగ్రీవ రావు, ముచర్ల తిరుపతి, వేల్పుల రవి, రాములు తదితరులు పాల్గొన్నారు.

## పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి నర్సింగరావు

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల పట్టణంలో గల పలు హనుమాన్ దేవాలయాల్లో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగం రావు ,మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్తిని అనిల్ లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్న ప్రసాద వితరణ చేసిన అనంతరం వారు మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆ స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలోకోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మచ్చ కవిత ,నాయకులు పుప్పాల ప్రభాకర్ , పేస్ చైర్మన్ ఎలిశెట్టి భూమారెడ్డి, కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంబేరి సత్యనారాయణ, తెడ్డువిజయ్ , రంజిత్ కర్ణాకర్, ఏఆర్ అక్బర్ ,సోగ్రాభి ,కాంగ్రెస్ నాయకులు , మహిళలు భక్తులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## పోయిన ఫోన్ లను ట్రాప్ చేసి పట్టుకున్న పోలీస్

**సూర్య మేడిపల్లి**



మండలంలోని పోరుమల్ల గ్రామానికి చెందిన కొలిపాక లక్ష్మీరాజం,అర్పెల్లి మధు ల మొబైల్ ఫోన్ లు పోవటంతో మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు.అట్టి ఫోన్ లను ట్రాప్ చేసి పట్టుకొని మంగళవారం రోజు ఎస్ ఐ శ్యామ్ రాజ్ రికవరీ చేసి వారికి అందించాడు. ఈ సందర్భంగా ఎస్ ఐ శ్యామ్ రాజ్ కు లాక్ష్మీరాజం,మధు లు కృతజ్ఞతలు తెలిపారు.

## నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

**-జిల్లా పంచాయతీ అధికారి ఆశలత**

**సూర్య, సెంటినరీ కాలనీ**



వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి ఆశలత అన్నారు. వేసవి నీటి సదుపాయాల కల్పన దృష్ట్యా రామగిరి మండలంలోని కలవచర్ల గ్రామం లో జిల్లా పంచాయతీ అధికారి ఆశలత ఆకస్మికంగా సందర్శించి పలు వార్డులలో తాగునీటి సదుపాయాలను కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వేసవి వడగాలుల దృష్ట్యా ప్రతి గ్రామంలో చలివేంద్రం లను నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్పీఓ అటుకాపురం శంకర్,ఎంపీఓ మోతే సమ్మిరెడ్డి, పంచాయతీ సెక్రటరీ సాతన శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలపై కళాకారుల అవగాహన సదస్సు

**సూర్య ముత్తారం**



తెలంగాణ సాంస్కృతిక సారథి కళా బృందంచే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో ఓటర్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ముత్తారం మండల కేంద్రంలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు నమోదు చేసుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఓటు ప్రజాస్వామ్య పద్ధతిలో ఉపయోగించే ప్రజల చేతిలో ఆయుధమని సమర్థవంతమైన పాలకులను ఎన్నుకోవాల్సిన బాధ్యత ప్రజలందరి పైన ఉందని పాట మాట రూపంలో ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులు జనగామ రాజనర్సు, ఈదునూరి పద్మ, కోంద్ర వెంకన్న గౌడ్, బుర్ర శంకర్ గౌడ్, సలెంద్ర రాజన్న, జిన్న రమా, కన్నూరి రేణుక, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఆలయంలో చోరి

**సూర్య మల్లాపూర్**

అర్ధరాత్రి ఆలయంలో చోరి జరిగిన ఘటన మండలంలోని ఓబులాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. సోమవారం అర్థ రాత్రి ఓబులాపూర్ గ్రామంలోని ఎల్లమ్మ ఆలయంలో గుర్తుతెలియని వ్యక్తులు తాళాలను పగలగొట్టి చోరికి పాల్పడి తులం బంగారు ఆభరణం దొంగిలించారని ఆలయ చైర్మన్ కోటగిరి బక్కన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు గ్రామాల్లో అనుమానస్పదంగా ఎవరైనా కనిపించినట్లైతే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి..

**- అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్**



**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలతో ఉన్న ధాన్యాన్ని త్వరితగతిన మద్దతు ధరపై కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు పాలకుర్తి మండలంలోని బసంత్ నగర్, అంతర్గాం మండలంలోని గోలివాడ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యం నిర్దేశిత తేమ శాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తడిసిపోకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలవద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించే వరకు పూర్తి బాధ్యత ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులకే ఉంటుందని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లర్లకు తరలించాలని, రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ లలో నమోదు చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని,నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులు, పాల్గొన్నారు.